నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
నల్లగొండ
ఆదివారం | ఆగస్టు 04, 2024 | www.navatelangana.com

ఆర్థిక సహాయం అందజేత



నవతెలంగాణ-చిట్యాల

మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన వరికుప్పల రాములు దశదిన కార్యక్రమానికి శనివారం కాంగ్రెస్ జిల్లా నాయకులు అంతటి పారిజాత, నరసింహ గౌడ్ హాజరై రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సుర్కంటి సత్తిరెడ్డి పిఏసిఎస్ చైర్మన్ ఏనుగు రఘురెడ్డి, పాల సంఘం చైర్మన్ మారగోని యాదయ్య, కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి చిర్రగొని శ్రీశైలం యాదవ్, మాజీ వార్డ్ మెంబెర్ అంతటి రాజు, దొండ యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐ శ్రీను నాయక్‌కు సన్మానం

నవతెలంగాణ-తిరుమలగిరిసాగర్



తిరుమలగిరి సాగర్ మండల పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా బి.శ్రీను నాయక్ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన్ను సన్మానించారు. ఎస్ఐ శ్రీనునాయక్ మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతలకు ప్రతిఒక్కరూ. సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల ఉపాధ్యక్షులు జటావత్ లాలు నాయక్ ,యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మేరావత్ ముని నాయక్, మాజీ ఎంపీటీసీలు బీలు నాయక్, హచ్చు నాయక్ ,శౌరి నాయక్,సెల్ మండల అధ్యక్షులు బాలు నాయక్ ,నాగేందర్ నాయక్ ,బద్దల వెంకన్న ,రమేష్ ,పాండు రంగ ,శంకర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

పాలస్తీనాలో మారణహోమ జ్వాలలు ఆపాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి



నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

పాలస్తీనాపై ఇజ్రాయిల్ చేస్తున్న మారణ హోమాన్ని ఆపాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి అన్నారు. శనివారం నల్లగొండ పట్టణంలోని సుభాష్ విగ్రహం దగ్గర నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ గడచిన పది నెలల్లో సామ్రాజ్యవాద అమెరికా దన్నుతో ఇజ్రాయిల్ సాగించిన దారుణ నరమేధంలో 40 వేలకు పైగా పాలస్తీనీయులు మరణించారన్నారు. అందులో 15 వేలమంది చిన్నారులే ఉన్నారని ఆవేదన చెందారు. 90వేల మంది పైగా క్షతగాత్రులు అయ్యారని ఇజ్రాయిల్ బాంబుల దాటికి గాజా ప్రాంతం 60 శాతం నివాస సముదాయాలు నాశనం అయ్యాయని లక్షల మంది నిరాశ్రయులు అయ్యారని, ఒకవైపు శాంతి జపం చేస్తూనే ఇజ్రాయిల్ కు ఆయుధం సాయం చేస్తున్న అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ పై స్వదేశంలోనే నిరసనలు వెల్లి వేతాయన్నారు. ఇదేవిధంగా యుద్ధం కొనసాగితే ఆ ప్రభావం ప్రపంచ దేశాల మధ్య మూడో ప్రపంచ యుద్ధం వచ్చే అవకాశం ఉందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా నాయకులు నారి ఐలయ్య, బండా శ్రీశైలం, పాలడుగు నాగార్జున, ప్రభావతి, సయ్యద్ హాశం, ఎండి. సలీం, పీ. నర్సిరెడ్డి, దండెంపల్లి సత్తయ్య, తుమ్మల పద్మ, మల్ల మహేష్, కొండ అనురాధ, దండెంపల్లి సరోజ, గాదె నర్సింహ, ఎంకన్న, అద్దంకి నరసింహ, సత్యనారాయణ, బొల్లు రవి, జిల్లా అంజయ్య సైదాచారి, రాములు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యను ప్రోత్సహించి..
తెలంగాణను రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దుతాం

- ఎస్ఎల్‌బీలో రూ. 80 కోట్లతో బహుళ వసతి గృహ నిర్మాణం
- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నవతెలంగాణ- నల్లగొండ కలెక్టరేట్



రాజకీయాల కతీతంగా ప్రభుత్వ విద్యను ప్రోత్సహించి తెలంగాణను దేశంలోనే రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. శనివారం నల్గొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో రూ.కోటితో నిర్మించనున్న అదనపు తరగతి గదుల నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ విద్యార్థులు చదువు పైన దృష్టి సారించి ఉన్నత లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని లక్ష్యసాధన కృషి చేయాలన్నారు. డిగ్రీ పూర్తయిన తర్వాత సొంతంగా ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పొందేలా విద్యార్థులకు అవకాశాలు కల్పించాల్సిన అవసరముందన్నారు. ఇందుకుగాను నల్గొండ జిల్లాలో 20 లక్షలతో నైపుణ్యాల అభివృద్ధి కేంద్రాన్ని నిర్మిస్తున్నామని, భవిష్యత్తులో ఈ కేంద్రాన్ని హైదరాబాదులో నిర్మించనున్న స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీకి అనుసంధానం చేస్తామని తెలిపారు. ఇటీవల ఐటీ రంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌కి అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దాల్సిన అవసరముందన్నారు. కళాశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థినికి కంప్యూటర్ శిక్షణ ఇవ్వాలని, కళాశాలకు ఎలాంటి వసతులు అవసరమైన సహకారం ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని, ప్రభుత్వ కళాశాలలో మంచి అధ్యాపకులు, అనుభవజ్ఞులు ఉంటారని ప్రైవేట్ కళాశాలలో అనుభవం లేని వారు ఉంటారని, అందువల్ల విద్యార్థులు, తల్లిదండ్రులు ప్రభుత్వ కళాశాలలు, పాఠశాలలను ఉపయోగించుకోవాలని కోరారు. నల్గొండ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో కోటి రూపాయల తో అదనపు తరగతి గదుల నిర్మాణం చేపట్టడమే కాకుండా, అవసరమైన అన్ని వసతులను కల్పిస్తామన్నారు. కళాశాలలో ఆర్వో వాటర్ ప్లాంట్ కావాలని విద్యార్థినిలు కోరగా 2000 మంది విద్యార్థులకు సరిపోయే విధంగా కెంట్ వాటర్ ప్లాంట్ ను వెంటనే ఏర్పాటు చేస్తామని చెప్పారు. నల్గొండ పట్టణం సమీపంలో ఎస్ఎల్బీసీ కాలనీ వద్ద 80 కోట్ల రూపాయలతో బహుళ వసతి గృహ నిర్మాణాన్ని చేపట్టనున్నామని, ఇక్కడి నుండి చదువుకునే విద్యార్థులకు ఉచితంగా ఆర్టీసీ బస్సు సౌకర్యం ఏర్పాటు చేసి అన్ని గ్రామాల నుంచి వచ్చే విధంగా ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కే. శ్రీనివాసరాజు, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్‌రమేష్, పంచాయతీ రాజ్ డిఈ గిరిధర్, నల్గొండ ఆర్డీవో రవి, తహసీల్దార్ శ్రీనివాస్,అధ్యాపక బృందం, తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలను నిషేధించాలి

- మహిళలకు భద్రత కల్పించాలి
- ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి



నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్

రాష్ట్రంలో విచ్చలవిడిగా వెలసిన బెల్ట్ షాపుల్లో ఎత్తివేయాలి మాదకద్రవ్యాలను నిషేధించి మహిళలకు భద్రత కల్పించాలని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం దొడ్డి కొమరయ్య భవనంలో ఆసంఘం జిల్లా కమిటీ సమావేశం కొండ అనురాధ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లు లక్ష్మి మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో బాలికలు మహిళల పైన రోజు రోజుకి లైంగిక వేధింపులు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలపై జరుగుతున్న అగత్యాలను అరికట్టాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని అన్నారు. ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని చెప్పి మహాలక్ష్మి పథకం కింద ఉచిత బస్సు కల్పించడం సంతోషము కానీ గతంలో 3800 బస్సులు ఉంటే వాటిని వెయ్యి బస్సులు తగ్గించారని అన్నారు. మారుమూల గ్రామాలకు బస్సులను ఏర్పాటు చేయాలని అలాగే బస్సుల సంఖ్య పెంచాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో అధికారంలోకి వస్తే మొదటి సంవత్సరం విద్యారంగానికి 15శాతం నిధులు కేటాయిస్తామని చెప్పారు ,కానీ మొన్న ప్రవేశపెట్టిన బడ్జెట్లో 7.0శాతం మాత్రమే నిధులు కేటాయించారని పేర్కొన్నారు.. దీన్ని బట్టి చూస్తే ప్రభుత్వ విద్యారంగాన్ని దివాల తీయించే విధంగా ఉందన్నారు. గతంలో కేసీఆర్ కిట్ పేరుతో ప్రభుత్వ దావకానాల్లో అమ్మాయిలకు ఇచ్చేవారని కానీ దాన్ని ప్రస్తావన బడ్జెట్లో లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పెరిగిన ధరలకనుగుణంగా మెస్, కాస్మొటిక్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు.

ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి మాట్లాడుతూ మైక్రో ఫైనాన్స్ లోన్ తీసుకున్న మహిళల సమస్యలపై జిల్లా వ్యాప్తంగా సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు. బతుకమ్మ చీరలు రద్దు చేయడం వల్ల వేల మంది చేనేత కార్మికులు ఉపాధి కోల్పోయారన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పునరాలోంచి కార్మికులకు ఉపాధి కల్పించి యథావిధిగా బతుకమ్మ చీరలను పంపిణీ చేయాలన్నారు. స్వయం సహాయక సంఘాలు ఇవ్వాల్సిన వడ్డీ లేని రుణం ఇవ్వాలని కోరారు. నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇచ్చి ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి కొండ అనురాధ, జిట్టా సరోజ, జిల్లా ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మ, జిల్లా సహాయ కార్యదర్శి చనపోయిన నాగమణి, జిల్లా కమిటీ సభ్యులు ఇందిరా, కనుకుంట్ల ఉమారాణి, ఎస్కే సుల్తానా, తదితరులు పాల్గొన్నారు.

ఐద్వా ఆధ్వర్యంలో విరాళాల సేకరణ



కేరళ రాష్ట్రం వయనాడులో వరదబాధితులకు ఆదుకోవాలని ఐద్వా రాష్ట్ర ప్రధానకార్యదర్శి మల్లు లక్ష్మి కోరారు. వరదబాధితులను ఆదుకోవడం కోసం ఆ సంఘం ఆధ్వర్యంలో శనివారం జిల్లాకేంద్రంలో విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేరళలో వరద బీభత్సం సృష్టించి అనేక గ్రామాలు నామ రూపాలు లేకుండా అయ్యాయన్నారు. వందలాదిమంది ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తంచేశారు. బాధితులను ఆదుకునేందుకు అందరూ ముందుకు రావాలని కోరారు.

సాగర్‌ప్రాజెక్టుకు జలకళ

- సాగర్ జలాశయానికి 5,26,858 క్యూసెక్కుల ఇన్ ఫ్లో
- 565అడుగుల వద్ద సాగర్ నీటి మట్టం

నవతెలంగాణ-నాగార్జునసాగర్



నాగార్జునసాగర్ డ్యామ్ జలకళను సంతరించుకుంది. ఎగువ ప్రాజెక్టులన్ని నిండుకుండలా మారి వచ్చిన నీటిని వచ్చినట్లు దిగువకు విడుదల చేస్తున్నారు. దీంతో శ్రీశైలం జలాశయానికి భారీ వరద కొనసాగుతుంది. శ్రీశైలం జలాశయం 10క్రస్ట్ గేట్లను 20అడుగుల మేర ఎత్తి 4,64,740 క్యూసెక్కుల నీటిని మరియు ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేపడుతూ 62,118 క్యూసెక్కుల నీటిని మొత్తం 5,26,858 క్యూసెక్కుల నీటిని దిగువన ఉన్న నాగార్జున సాగర్ రిజర్వాయర్ కు విడుదల చేస్తున్నారు.దీనితో నాగార్జునసాగర్ జలాశయం నిండుకుండాల తలపిస్తోంది.డ్యామ్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులకు కాగా ప్రస్తుతం 565.00 అడుగులవద్ద నీరు నిల్వవుంది.డ్యామ్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312 టీఎంసీలు కాగా ప్రస్తుతానికి 244.1480 టీఎంసీల నీరు నిల్వ ఉంది.జలవిద్యుత్ కేంద్రం ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేపడుతూ 27,507 క్యూసెక్కుల నీటిని,కుడి కాలువ ద్వారా 6660 క్యూసెక్కుల నీటిని,ఎడమ కాల్వద్వారా 3374క్యూసెక్కుల నీటిని,ఎస్.ఎల్.బి.సి ద్వారా 1800 క్యూసెక్కుల నీటిని,లోలేవల్ కెనాల్ ద్వారా 400క్యూసెక్కుల నీటిని మొత్తం 39,741 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.



పాలస్తీనాపై ఇజ్రాయిల్ మరణ హోమం ఆపాలి

- సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు ప్రమీల

నవ తెలంగాణ- నకిరేకల్

పాలస్తీనియన్లపై ఇజ్రాయిల్ మరణ హోమం ఆపాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల అన్నారు. పాలస్తీనియన్ల పై ఇజ్రాయిల్ మరణ హెూమానికి వ్యతిరేకంగా నకిరేకల్ పట్టణంలో శనివారం నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రమీల మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి తీర్మానాలను, ఐసిజే తీర్పులను ఇజ్రాయిల్ ఉల్లంఘిస్తూ అమెరికా మద్దతుతో ఇజ్రాయిల్ చేస్తున్న మారణ హెూమం దురాగతాలకు వ్యతిరేకంగా సంఘీభావం తెలియజేయాలని భారత ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి ఒంటెపాక వెంకటేశ్వర్లు, నాయకులు మర్రి వెంకటయ్య, బి. ఇందిర, వి. కృష్ణ, తాజేశ్వర్, లక్ష్మి, బి. ప్రకాశరావు, ఎం. రవీందర్, లక్ష్మణరావు, జమదగ్ని, ఏ. శ్రీనివాస్ పాల్గొన్నారు

పెట్రోల్‌బంకుల్లో..
సైబర్ నేరానికి పాల్పడుతున్న ముఠా అరెస్ట్



నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

పెట్రోల్ బంకుల్లో సైబర్ నేరాలకు పాల్పడుతున్న ఒక ముఠాను పోలీసులు అరెస్ట్ చేసిన ఘటన పట్టణంలో శనివారం జరిగింది. డీఎస్పీ రాజశేఖర్‌రాజు తెలిపిన వివరాల ప్రకారం... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పల్నాడు జిల్లాకు చెందిన వేముల శ్రీనివాస్‌రావు, అనాల శివ, పడితం సిద్దార్థరెడ్డి, నీలటూరి రవికుమార్, మాలపాటి శౌరి అనే ఐదుగురు వ్యక్తులు తమ బంధువులు ఆసుపత్రిల్లో ఉన్నారని, నగదు ఇవ్వాలని ఇటీవల జిల్లాలో ఏడు పెట్రోల్ బంక్‌లలో స్వైపింగ్ మిషన్ల ద్వారా ఏటీఎం కార్డుతో డబ్బులను బదిలీ చేస్తామని చెప్పి మోసానికి పాల్పడ్డారన్నారు. పెట్రోల్ బంక్‌ల యజమానుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసి ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసి విచారించామని తెలిపారు. పెట్రోల్ బంక్‌కు వెళ్లి స్వైపింగ్ మిషన్ ద్వారా ఏటీఎం కార్డుతో డబ్బులను బదిలీ చేస్తామని తమకు నగదు ఇవ్వాలని దానికి గాను కొంత కమిషన్ ఇస్తామంటూ బంక్ బాయ్‌లను మభ్యపెట్టారు. ముందుగా అనుకున్న ప్రకారమే స్వైపింగ్ మిషన్‌లో ఏటీఎంతో నగదును బదిలీ చేసి బంక్ బాయ్‌లకు చూపిస్తారు. తరువాత వారిని మాటల్లో పెట్టి వీవోఐడీ అనే ఆప్షన్ ద్వారా ట్రాన్స్‌ఫర్ చేసిన డబ్బులను తిరిగి వెనక్కి పంపవచ్చని తెలుసుకోని డబ్బులు వెనక్కి తీసుకోవడం జరుగుతుందని వివరించారు. ఈ విధంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలో నేరేడుచర్ల, వాడపల్లి, మిర్యాలగూడటౌన్, వేములపల్లి, మాడ్గులపల్లి, తిప్పర్తి, నల్లగొండ పెట్రోల్ బంక్‌ల వద్ద సైబర్ నేరాలకు పాల్పడినట్లు తెలిపారు. ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసి వీరి నుంచి రూ.1.80లక్షల నగదు, రెండు సెల్‌ఫోన్లు, ఒక క్రెడిట్‌కార్డు, ఒక గ్లామర్ బైక్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఐదుగురు నిందితులను కోర్టులో రిమాండ్ చేసినట్లు పేర్కొన్నారు. ఈ కేసును చేదించిన మిర్యాలగూడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్, కె.వీరబాబు, వేములపల్లి ఎస్సై, డి.విజయ్ కుమార్, డి.ప్రేమ సింగ్, హెడ్-కానిస్టేబుల్ మరియు సిబ్బందిని డిఎస్పి అభినందించారు.

రాత్రి వేళల్లో వ్యాపారానికి వెసులుబాటు కల్పించాలని వినతి

నవతెలంగాణ-మిర్యాలగూడ



రాత్రి వేళలో హెూటళ్లకు చిరు వ్యాపారులకు వెసులుబాటు కల్పించాలని ఏఐఎంఐఎం జిల్లా సహాయ కార్యదర్శి సయ్యద్ ఫరూక్ కోరారు. ఆ పార్టీ ఆధ్వర్యంలో చిరు వ్యాపారులతో కలిసి శనివారం సాయంత్రం ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్రంఅందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా మిర్యాలగూడలో రాత్రి పదిన్నర తర్వాత హెూటల్లు, పాన్ షాపులు, ఆహారపదార్థాల అమ్మే దుకాణాలను పోలీసులు బలవంతంగా మూయించి వేస్తున్నారని ఆరోపించారు. ఫుడ్ కోర్టులకు రాత్రి పది తర్వాతనే గిరాకీ ఉంటుందని తెలిపారు. రాత్రి పూట తొందరగా దుకాణాలు బంద్ చేయించడం వల్ల గిరాకి లేక దుకాణదారులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాత్రి పది తర్వాత ఇలాంటి ఆహార పదార్థాలు దొరకకపోవడంతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. రాత్రి సమయాలలో రెండు గంటల పాటు వెసులుబాటు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు విద్యార్థి విభాగం జాతీయ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సురేష్ బిఎంపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు వజ్రగిరి అంజయ్య, ముబిన్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-మాడుగులపల్లి

రైతు బీమాకు ఈ నెల5 చివరి తేదీ అయినందున రైతులు అప్లయ్ చేసుకోవాలనిమండల వ్యవసాయ అధికారి సైదా నాయక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టాదారు పాసుబుక్ జూన్ 28 వరకు వచ్చినవారు, గతంలో ఎవరైతే రైతు బీమా చేయని వారు అప్లయ్ చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని మండలంలోని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు..

రేషన్ కోసం...
లబ్దిదారుల తిప్పలు



- 2,3 కిలోమీటర్లు వెళ్లాల్సిందే ..
- గ్రామ పంచాయతీలుగా ఏర్పడిన తప్పని ఇబ్బందులు

2018 ఆగస్టులో నకిరేకల్ మండలంలో నాలుగు నూతన గ్రామపంచాయతీలు ఏర్పడ్డాయి గ్రామపంచాయతీలుగా ఏర్పడితే గ్రామ అభివృద్ధి తో పాటు సౌకర్యాలు కలుగుతాయని ఆశించిన ప్రజలకు నిరాశే మిగిలింది. ఎన్నో ఏండ్లుగా రేషన్ దుకాణాల కోసం ఎదురుచూస్తున్న లబ్దిదారులు నేటికీ రెండు, మూడు కిలోమీటర్లు వెళ్లి తీసుకోవాల్సిన పరిస్థితి ఉంది. తమ ఇబ్బందులు పట్టించుకోని సమస్యను పరిష్కరించాలని లబ్దిదారులు, గ్రామస్తులు అధికారులకు విన్నవించిన ఫలితం లేకుండా పోయింది.

నవతెలంగాణ- నకిరేకల్

మండలంలోని చందంపల్లి గ్రామపంచాయతీ నుండి గొల్లగూడెం, గోరింకల పల్లి నుండి మోదిని గూడెం, మంగళపల్లి నుండి నరసింహ పురం, ఒగోడు నుండి నడిగూడెం గ్రామపంచాయతీలుగా ఏర్పడ్డాయి. గొల్లగూడెం గ్రామపంచాయతీ పరిధిలో మాణిక్యాల గూడెం, అడవి బొల్లారం గ్రామాలు ఉన్నాయి. గ్రామపంచాయతీలు ఏర్పాటైనప్పటినుండి రేషన్ దుకాణాల ఏర్పాటు కోసం అక్కడి ప్రజలు చేస్తున్న ప్రయత్నాలు నేటికీ ఫలించలేవు. పాలెం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న టేకులగూడెం వాసులు కూడా స్థానికంగానే రేషన్ ఇవ్వాలని పట్టుబడుతున్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులకు, అధికారులను కలిసి వినతి పత్రాలు అందజేసినా నేటికి సమస్య పరిష్కారం కాలేదు. ఇటీవల జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే వేముల వీరేశం సదరు గ్రామాలకు స్థానికంగానే రేషన్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

రెండు గ్రామాలు సరే... మూడు గ్రామాల మాటేంటి..

నడిగూడెం గ్రామంలో 141 కార్డులకు 27 క్వింటాలు, గొల్లగూడెం గ్రామంలో సుమారు 130 కార్డులకు 23 క్వింటాలు, టేకుల గూడెంలో 57 కార్డులకు ఏడు క్వింటాలు, నరసింహపురంలో 130 కార్డులకు 24 క్వింటాలు, మోదిని గూడెంలో సుమారు 200కార్డులకు 30 క్వింటాల రేషన్ ఉంది. నరసింహపురం గ్రామ లబ్దిదారులకు మంగళపల్లి రేషన్ దుకాణం నుండి పంపిణీ చేయాల్సి ఉండగా ఇటీవల గ్రామపంచాయతీ ట్రాక్టర్ ద్వారా సదరు రేషన్ ను గ్రామానికి తెప్పించుకొని అక్కడే పంపిణీ చేస్తున్నారు. జులై నెలలో మోదిని గూడెం లోనే రేషన్ సరఫరా చేశారు. నడిగూడెం, గొల్లగూడెం, టేకులగూడెం గ్రామాల లబ్దిదారులకు మాత్రం స్థానికంగా సరఫరా చేయడం లేదు.

స్థానికంగా పంపిణీ చేయండి :
మాధవీరస్వామి, నడిగూడెం.



మా గ్రామంలో రేషన్ దుకాణం ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించండి. లేకుంటే గ్రామంలోనే నెలలో రెండు, మూడు రోజులు రేషన్ సరఫరా చేస్తే బాగుంటుంది. అధికారులు స్పందించాలి.

ఇబ్బందులు పడుతున్నాం పట్టించుకోండి :
పకీరు వీరారెడ్డి, టేకులగూడెం.



రేషన్ బియ్యం కోసం మూడు కిలోమీటర్లు వెళ్లాల్సి వస్తుంది. రేషన్ ఇచ్చినప్పుడల్లా ఇబ్బందులు పడుతున్నాం అధికారులకు విన్నవించాం. మా గ్రామంలో పంపిణీ చేయాలని కోరాం. పట్టించుకోవడం లేదు.


మెస్ చార్జీలు పెంచాలి : కేవీపీఎస్




నవతెలంగాణ-శాలిగౌరారం

పెరుగుతున్న ధరలకనుగుణంగా మెస్ చార్జీలు పెంచాలని కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వంటెపాక కృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండలకేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహాన్ని సందర్శించి సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు పాకెట్ మనీని రూ.1500ఇవ్వాలని, సరైన పోషకాహారాన్ని సమయానికి అందించాలని డిమాండ్ చేశారు. కిటికీలకు జాలీలు లేకపోవడంతో దోమలు విపరీతంగా కుడుతున్నాయని విద్యార్థులు వారి బాధను వెలిబుచ్చుకుంటున్నారని తెలిపారు. విద్యార్థులకు ఇడ్లీ, పూరి, వడ వంటి టిఫిన్లు పెట్టాలని కోరారు. హాస్టల్‌లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల మండల నాయకులు చలకాని మల్లయ్య, బి.లింగాప్రసాద్, మక్కా బుచ్చి రాములు, కే.లింగయ్య, డి.లింగయ్య, బి .వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన అప్పులు ... తెస్తున్న ప్రాణాలకు ముప్పు





నవతెలంగాణ-నార్కట్‌పల్లి

ఒంటరి మహిళగా ఉంటూ.. జీవనం సాగించేందుకు.. తమ దగ్గర ఉన్న డబ్బులు తెలిసినవారికి అప్పుగా ఇచ్చి.. ఆ డబ్బుతో వస్తున్న వడ్డీతో జీవనం సాధించాలని అనుకునే ఆలోచన ఇచ్చిన అప్పులు ప్రాణాలకు ముప్పుగా మారుతున్నాయి. మండల పరిధిలోని ఔరవాణి గ్రామంలో మాజీ సర్పంచ్ ముప్పిడి పిచ్చమ్మ మార్చి24వ తేదీన హత్యకు గురైంది. ఈ హత్య వెనకాల ఆమె ఇచ్చిన అప్పులే ప్రాణానికి ముప్పుగా నిలిచినట్లు పోలీసులు నిర్ధారించారు. అదే తరహాలో ఈ నెల 2న జరిగిన జానమ్మ హత్య సైతం తాను ఇచ్చిన లక్ష రూపాయలు చెల్లించాలని రంగనాయకమ్మకు ఒత్తిడి తేవడంతో ఆమె కుమారుడు కార్తీక్ హత్యకు పాల్పడినట్లు గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. దీంతో ఒంటరి మహిళలు ఇస్తున్న అప్పులు ప్రాణానికి ముప్పుగా మారుతున్నాయని ఆయా గ్రామాల ప్రజలు చర్చించుకుంటునానరు.

విద్యార్థులకు షూ పంపిణీ

నవతెలంగాణ-కట్టంగూర్

మండలంలోని కలిమెర ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నల్లగొండ లయన్స్ క్లబ్ స్నేహ ఆధ్వర్యంలో షూ, సాక్స్‌లు పంపిణీచేశారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ మేక నాగయ్య, ఆ క్లబ్ సభ్యులు ఎర్ర అనిత, దీపిక, మండల నోడల్ అధికారి అంబటి అంజయ్య పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నర్రా సరళ, భద్రి నారాయణ, సీఆర్‌పీ.రమేష్ పాల్గొన్నారు.

'స్వచ్ఛదనం-పచ్చదనం' విజయవంతం చేయాలి

నవతెలంగాణ-చివ్వెంల



స్వచ్ఛదనం-పచ్ఛదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీవో దయాకర్ అన్నారు. మండలంలోని చందుపట్లలో శనివారం గ్రామపంచాయతీ కార్యాలయంలో స్వచ్ఛదనం-పచ్ఛదనం కార్యక్రమం నిర్వహణపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామంలో వివిధ శాఖల్లో పని చేస్తున్న అధికారులు, సిబ్బంది సమన్వయం చేసుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పేర్కొన్నారు. ఈ పంచాయతీ కార్యదర్శి మల్లయ్య, అంగన్వాడీ టీచర్లు అన్నపూర్ణ, జానమ్మ సమభావన సంఘం మండల అధ్యక్షురాలు జయలక్ష్మి, వీవోఏలు శ్రావణి, లావణ్య, ఆశా కార్యకర్తలు ఉపేంద్ర, గ్రామస్తులు పాల్గొన్నారు.

అదనపు కలెక్టర్ ప్రియాంక బదిలీ

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సిహెచ్ ప్రియాంకను బదిలీ చేస్తు ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. ఆమెను మున్సిపల్, అర్బన్ డెవలప్మెంట్ డిప్యూటీ కమిషనర్గా నియమించడం జరిగింది. స్థానిక సంస్థల అదనపు స్తే కలెక్టర్గా జిల్లాలో భాద్యతలు స్వీకరించిన 2018 క్యాడర్ ఐఏఎస్ అధికారిని ప్రియాంక సంవత్సరం పాటు జిల్లాలో విధులు నిర్వహించారు. గ్రామ పంచాయతీలు, మున్సిపాల్టీలలో జరిగిన అభివృద్ధి సంక్షేమ పథకాల అములులో తనదైన ముద్ర వేశారు.

పాలస్తీనా పై ఇజ్రాయిల్ దాడులు మానుకోవాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులు మాను కోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి డిమాండ్ చేశారు. జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పాలస్తీనా పై ఇజ్రాయిల్ దాడులను నిరసిస్తూ శనివారం స్థానిక నల్లాల బావి సెంటర్ లో ఇజ్రాయిల్ దేశదిష్టిబొమ్మ ను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలస్తీ నా మీద ఇజ్రాయిల్ సాగిస్తున్న అరాచకాలకు భారత్ వంత పాడటం మానుకోవాలని పేర్కొన్నారు. ఇజ్రాయిల్తో మిలటరీ సంబంధాలు విర మించుకోవాలని కోరారు. ఇంటర్నేషనల్ కోర్టు ఆదేశాల ప్రకారం మిలిటరీ సామాగ్రి ఎగుమతి లైసెన్స్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆ దేశంలో అన్ని సైనిక ఒప్పందాలు రద్దు చేయాలని పేర్కొన్నారు. ప్రపంచంలోని అనేక దేశాలు పాలస్తీనా పై చేస్తున్న దాడులను ఖండిస్తున్నా అమెరికా ప్రోద్బలంతో ఇజ్రాయిల్ పాలస్తీనా పై దాడులు చేస్తుందన్నారు. భద్రత మండలి వెంటనే జోక్యం చేసుకొని యుద్ధాన్ని ఆపాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, మట్టిపల్లిసైదులు,కోట గోపి, జిల్లా కమిటీ సభ్యులు దండ వెంకటరెడ్డి, జిల్లపల్లి నరసింహారావు, ధనియాకుల శ్రీకాంత్, పులుసు సత్యం, వీరబోయిన రవి, కొప్పుల రజిత, చిన్నపంగా నరసయ్య, నాయకులు వల్లపు దాసు సాయికుమార్, బానోతు వినోద్ నాయక్,షేక్ జహంగీర్, ములకలపల్లి సైదులు తదితరులు పాల్గొన్నారు.

వయనాడు వరద బాధితులను ఆదుకోవాలి

కేరళలోని వయనాడు లో కొండ చరియలు విరిగి వరద సృష్టించిన బీభత్సం కు నష్ట పోయిన ప్రజలను ఆదుకోవడం కోసం అందరూ విరివిగా విరాళాలు ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి పిలుపునిచ్చారు. జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కేరళ వరద బాధితుల సహాయార్థం శనివారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన విరాళాలల సేకరణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కేరళలో వరద బీభత్సం సృష్టించి అనేక గ్రామాలు నామ రూపాలు లేకుండా అయ్యాయని వందలాదిమంది ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తంచేశారు. కులాలకు రాజకీయాలకు మతాలకతీతంగా వరద తాపానికి గురై విలవిలలాడుతున్న కేరళ వయనాడు బాధితులను సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు ,కోట గోపి జిల్లా కమిటీ సభ్యులు జె.నర్సింహరావు ,దండా వెంకటరెడ్డి, పులుసు సత్యం, కొప్పుల రజిత, చిన్నపంగి నరసయ్య, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం రాంబాబు, కిరాణం అండ్ ఫ్యాన్సీ మర్చంట్ అధ్యక్షులు బొమ్మిడి లక్ష్మీనారాయణ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వినోద్, వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాస్ సాయికుమార్, నాయకులు ఎండి జహంగీర్, నల్ల మేకల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

ధరణి పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

- సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్
- ధరణి సమస్యల పరిష్కారానికి నూతన ఆర్.ఓ.ఆర్. బిల్లుపై ప్రజాభిప్రాయ సేకరణ

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



ధరణి పెండింగ్ దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ సత్వరమే పరిష్కరించాలని సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ సూచించారు. ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి చేపట్టాల్సిన చర్యలపై శనివారం హైదరాబాద్ సీసీఎల్ఏ కార్యాలయం నుండి ఆయన జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ధరణి సమస్యలను పరిష్కరించేందుకు వీలుగా రూపొందించిన నూతన ఆర్.ఓ.ఆర్ ముసాయిదా బిల్లు-2024 పై ప్రజల నుంచి సూచనలు, సలహాలు స్వీకరించేందుకు సీసీఎల్ఏ వెబ్సైట్ (www.ccla.telangana.gov.in) ద్వారా అవకాశం కల్పించడం జరిగిందని వీడియో కాన్ఫరెన్స్ సందర్భంగా కమిషనర్ నవీన్ మిట్టల్ వెల్లడించారు. ఈ నెల 2వ తేదీ నుంచి 23వ తేదీ వరకు ఈ ముసాయిదా బిల్లుపై ప్రజలు ఎవరైనా సరే తమ అభిప్రాయాలను ప్రభుత్వానికి తెలియజేయవచ్చని అన్నారు. సలహాలు, సూచనలను ఈ మెయిల్ (ror2024-rev@telangana.gov.in) ద్వారా తెలుపవచ్చని సూచించారు. పోస్ట్ ద్వారా కూడా 'ల్యాండ్ లీగల్ సెల్, సీసీఎల్ఏ కార్యాలయం, నాంపల్లి, స్టేషన్ రోడ్, అన్నపూర్ణ హెూటల్ ఎదురుగా, ఆబిడ్స్, హైదరాబాద్ 500001' చిరునామాకు పంపించవచ్చని తెలిపారు.అనంతరం ఆయా మండలాల ఆర్డీఓలు, తహశీల్దార్లు లతో కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సమావేశం నిర్వహిం చారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పెండింగ్ ఉన్న ధరణి దరఖాస్తులను ప్రణాళి కాబద్ధంగా పరిష్కరించాలని, సీ.సీ.ఎల్.ఏ కమిషనర్ సూచనల మేరకు వీలైనంత త్వరగా పెండెన్సీ పూర్తి చేయాలని సూచించారు. తహసిల్దార్, రెవెన్యూ డివిజనల్ అధికారి స్థాయిలలో పెండింగ్లో ఉన్న దరఖాస్తులను వారం పది రోజుల్లోపు క్లియర్ చేయాలని గడువు విధించారు. పెండింగ్ మ్యూటేషన్ వంటి దరఖాస్తులను రికార్డులు పరిశీలించి వెంటనే పరిష్కరించాలని, మండలాల వారిగా పెండింగ్ దరఖాస్తులను రివ్యూ చేసుకోవాలని, సుదీర్ఘ కాలం నుండి పెండింగ్లో ఉన్న వాటిని ముందుగా పరిశీలన జరిపి పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం రాష్ట్ర స్థాయిలో ప్రతి మంగళవారం, శుక్రవారం నిర్వహిస్తున్న ప్రజావాణి,జిల్లా ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు సమర్పిస్తున్న అర్జీలను ఆయా శాఖలకు బదిలీ చేయడం జరుగుతోందన్నారు. వీటిని అత్యంత ప్రాధాన్యతతో సత్వర పరిష్కారం జరిగేలా చూడాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో అదనపు కలెక్టర్ బియస్ లత, ఆర్డీవో లు వేణుమాధవ్, సూర్యనారాయణ, శ్రీనివాసులు, సంబంధిత అధికారులు, ఆయా మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.

ప్రయివేటు టీచర్లపై సీఎం అనుచిత వ్యాఖ్యలు

- తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షులు గోపగాని లింగమూర్తి

నవతెలంగాణ-తుంగతుర్తి



శుక్రవారం ఎల్బీ స్టేడియంలో ప్రయివేటు టీచర్లను ను కించపరుస్తూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడిన అనుచిత వ్యాఖ్యలను ఉపసం హరించు కోవాలని తెలంగాణ ప్రైవేటు టీచర్స్ ఫోరం తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షులు గోపగాని లింగమూర్తి డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలల్లో పని చేస్తున్న ప్రైవేటు ఉపాధ్యాయులు కూడా తెలంగాణ రాష్ట్ర ప్రజలేనని అన్నారు. ప్రభుత్వ ఉపా ధ్యాయుల ఆత్మీయ సమ్మేళనంలో ప్రభుత్వ ఉపాధ్యా యులలో ప్రేరణ కల్పించడం కోసం ముఖ్యమంత్రి చేసిన ప్రసంగంలో ఇంటర్ పాస్ అయిన వాళ్లు డిగ్రీ ఫెయిల్ అయిన వాళ్లే ప్రైవేటు పాఠశాలల్లో ఉపాధ్యాయులుగా పని చేస్తున్నారని అయినా ప్రైవేట్ పాఠశాలల్లో ఎక్కువ మంది విద్యార్థులు చదువుతున్నారని అన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులను గొప్ప జ్ఞానం కలవారని డాక్టరేట్ కలవారిని పొగుడుతూ ప్రైవేటు టీచర్లను చులకన చేసి మాట్లాడడం తీవ్రంగా ఖండించదగ్గ విషయం అన్నారు. మీరు ప్రభుత్వం ఉపాధ్యాయులను పొగడండి ఆకాశానికి ఎత్తండి తమకేమీ అభ్యంతరం లేదు కానీ ప్రైవేట్ ఉపాధ్యాయులను కించపరచడం సమంజసం కాదు అన్నారు. రాష్ట్రంలోని దాదాపు 12 వేల ప్రైవేట్ పాఠశాలల్లో మూడు లక్షల మందికి పైగా విద్యాబోధన చేస్తున్నారని మేము కూడా ఓటర్లమేనని తెలంగాణ రాష్ట్రంలో అంతర్భాగమని మరిచిపోవద్దని అన్నారు.. ప్రభుత్వం ఇచ్చే ఉద్యోగ అవకాశాలు తక్కువగా ఉండటం వల్ల తాము వాటిని సాధించలేకపోతున్నాం కానీ టాలెంట్ లేక కాదు అని అన్నారు.

15 తేదీ తరువాత నూతన జిల్లా కమిటీ ఎన్నిక

- బిషప్ సిహెచ్. సల్మాన్ రాజు,బిషప్ దుర్గం ప్రభాకర్

నవతెలంగాణ-సూర్యాపేట



ఈ నెల 15 తరువాత జిల్లా పాస్టర్స్ పెలోషిప్ నూతన కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు బిషప్ సి. హెచ్. సల్మాన్ రాజు,బిషప్ దుర్గం ప్రభాకర్ తెలిపారు.శనివారం స్థానిక గోపాలపురంలో సంఘ కాపరి రెవ. డా.పి.జాన్ మార్క్ డబ్ల్యూ. యం. ఇ.చర్చిలో జరిగిన సూర్యాపేట, కోదాడ, హుజూర్నగర్, తుంగతుర్తి, నియోజకవర్గ ,పట్టణ అధ్యక్షుల ముఖ్యుల సదస్సులో వారు మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా ఎంతో కష్టపడి దర్శనంతో సంఘాలను ఏర్పాటు చేసుకొని సేవ జరిగిస్తున్నటువంటి సంఘ సేవకులు, సంఘ కాపరులు, సంఘ నాయకులు ఈ కష్ట సమయంలో సంఘవిద్రోహ శక్తుల ద్వారా వచ్చే ఇబ్బందులు ఎదుర్కొంటూ సంఘాలను కు టుంబాలను కాపా డు కోవాలోని కోరారు. ఈ కార్యక్ర మంలో పట్టణ అ ధ్యక్షులు రెవ. ఇం జమూరి గబ్రీయల్, నియో జకవర్గం అ ధ్యక్షులు రెవ డా. జలగం జేమ్స్, కోదాడ నియోజకవర్గం అధ్యక్షులు రెవ డా. వి. యెషయా, హుజూర్నగర్ పాస్టర్స్ చైర్మన్ రెవ. డా. మీసా దేవసహాయం, తుంగతుర్తి నియోజకవర్గం అధ్యక్షులు బ్రదర్ మందుల బాబు రావు, రెవ. డా. మిట్టగడుపుల హాజర్య,ధరవత్ లాకు నాయక్,బ్రదర్ వి. పి. దానియేలు, పాస్టర్ మాడుగుల సుందర్ రావు, తలకప్పల దయాకర్, రాజేష్, జాన్ పాల్,బొజ్జ ప్రశాంత్, రవి కాంత్, ఉటుకూరి రాజు పాల్గొన్నారు.

వేణారెడ్డిని సన్మానించిన ప్రవీణ్ రెడ్డి

నవతెలంగాణ-పెన్పహాడ్



సూర్యాపేట పబ్లిక్ క్లబ్ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన కొప్పుల వేణారెడ్డిని శనివారం కాంగ్రెస్ మండల నాయకులు నారాయణ, ప్రవీణ్రెడ్డి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీతికి, నిజాయితీకి మారుపేరయినా వేణారెడ్డి పబ్లిక్ క్లబ్ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం చాలా సంతోషకరమైన విషయమన్నారు.మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్రెడ్డి ఆశీస్సులతో రానున్నరోజుల్లో ఎన్నో ఉన్నంతపదవులు అలంకరించి గొప్ప నాయకునిగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

తల్లిపాలు బిడ్డకు ఎంతో మేలు

నవతెలంగాణ-పెన్పహాడ్



తల్లి పాలు బిడ్డకు ఎంతో మేలని ఐసీడీఎస్ సూపర్వైజర్ హనీఫ అన్నారు.తల్లిపాల వారో త్సవాలలో భాగంగా మాచారం గ్రామంలోని అంగన్వాడీ-1లో అంగన్వాడి టీచర్ దుర్గ ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య అతిథిగా ఆమె పాల్గొని మాట్లాడారు.పుట్టిన బిడ్డకు 6 నెలల పాటు తల్లిపాలు అందించడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం పొందుతారని తెలిపారు.ఈ మధ్యకాలంలో వివిధ కారణాలతో తల్లులు తమ పిల్లలకు పాలు పట్టించడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని ,తద్వారా చిన్నారుల ఎదుగుదలపై ప్రభావం చూపుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ శశిరేఖ, ఉపాధ్యాయురాలు చంద్రకళారెడ్డి, ఏఎన్ఎం భవాని, పంచాయతీ కార్యదర్శి వెంకటలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

జటోతుతండాలో వికలాంగ మహిళా దారుణ హత్య

నవతెలంగాణ-సూర్యాపేట రూరల్



వికలాంగ మహిళ హత్యకు గురైన ఘటన సూర్యాపేట జిల్లా సూర్యాపేట మండల పరిధిలోని జాటోత్ తండా గ్రామంలో శుక్రవారం రాత్రి జరిగింది. సూర్యాపేట రూరల్ సీఐ సురేందర్రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... సూర్యాపేట మండల పరిధిలోని జాటోతు తండా గ్రామానికి చెందిన ధరావత్ రమణ (36) పదేండ్లుగా తన స్వగ్రామంలో ఉంటుంది. శుక్రవారం రాత్రి తన నివాసంలో నిద్రిస్తుండగా గుర్తు తెలియని వ్యక్తులు రమణను హత్య చేసినట్లు చేశారు. హత్యకు గల వివరాలు తెలియరాలేదు. డాగ్స్ స్క్వాడ్ బందాల ఆధారంతో విచారణ చేపట్టి రమణ హత్య చేసిన వ్యక్తులను పట్టుకుంటామని సీఐ తెలిపారు.

పాత కలెక్టరేట్లో ఫీజు రీయింబర్స్మెంట్ ఫైల్స్ దర్శనం

- గాలికి వదిలేసిన బీసీ సంక్షేమ శాఖ అధికారులు

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



ఫొటోలో ఉన్నవి చిత్తు కాగితాలు కాదు ప్రభుత్వ శాఖలోని ముఖ్యమైన ఫైల్స్ ఎంతో మంది విద్యార్థుల భవిష్యత్కి సంబంధించిన ఫీజురీయింబర్స్మెంట్ ఫైల్స్.ఎంతో మంది ఉపాధి కొరకు పెట్టుకున్న అప్లికేషన్లు. వీటిని జాగ్రత్తగా భద్రపరచాల్సిన ఆఫీసర్లు ఇలా గాలికొదిలేశారు..ఇది సూర్యాపేట జిల్లాలోని బీసీ సంక్షేమ శాఖలోని అధికారుల నిర్వాకం. గతేడాది కొత్తగా కలెక్టరేట్ నిర్మాణం పూర్తి చేసుకుని పాత కలెక్టరేట్ నుండి నూతన కలెక్టరేట్కు షిఫ్ట్ చేశారు. అన్ని శాఖలకు సంబంధించిన ముఖ్యమైన ఫైల్స్ భద్రంగా కొత్త కలెక్టరేట్ కు తరలించారు. కానీ బీసీ సంక్షేమ శాఖకు సంబంధించిన ముఖ్యమైన ఫైల్స్ మాత్రం పాత కలెక్టరేట్లోనే చెత్త కుప్పలో పడేశారు. ఫైల్స్లను డిజిటైలేషన్ చేశాక భద్రపరచాల్సి ఉండగా ఇలా నిర్లక్ష్యంగా అక్కడే వదిలేశారు. బీసీ కార్పొరేషన్ లోన్లకు సం బంధించిన అప్లికేషన్లు, విద్యార్థుల ఫీజురీయింబర్స్మెంట్ అప్లికేషన్లు, ఆఫీసులకు సంబంధించిన కీలక పత్రాలు ఇలా నిర్లక్ష్యంగా పడేశారు. బీసీ సంక్షేమ శాఖకు సంబంధించిన పత్రాలు ఇలా పాత కలెక్టరేట్లోనే వదిలేయడం పట్ల జిల్లా ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై బీసీ సంక్షేమ శాఖ అధికారిణి నీ వివరణ కోరగా షిఫ్ట్ చేసే సమయంలో లీవ్లో ఉన్నానని సమాధానం తెలిపారు.

అధికారులు బాధ్యతతో పని చేయాలి

- ఎంపీడీఓ చక్రాల సంతోష్ కుమార్

నవతెలంగాణ-చివ్వెంల



అధికారులు బాధ్యతతో పని చేయాలని ఎంపీడీఓ చక్రాల సం తోష్కుమార్ అన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సా ధారణ బదిలీలలో భాగంగా బదిలీపై వచ్చిన అధికారులు శనివారం విధుల్లో చేరారు. సూపరింటెండెంట్గా డి.విజయలక్ష్మి, ఎంపీవో దయాకర్, జూనియర్ అసిస్టెంట్ సరస్వతి, 5 గ్రామ పంచాయతీలకు కార్యదర్శులు, కార్యాలయ సిబ్బందిలకు అభినందనలు తెలిపారు. అనంతరం వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ శ్రీధర్ నాయుడు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

రుణమాఫీ అయిన రైతులకు కొత్త రుణాలు మంజూరు

- పీఏసీఎస్ చైర్మెన్ ఓరుగంటి శ్రీనివాసరెడ్డి

నవతెలంగాణ-కోదాడరూరల్



రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయమని కోదాడ పీఏసీఎస్ చైర్మెన్ ఓరుగంటి శ్రీనివాస్రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని పీఏసీఎస్ కార్యాలయంలో వైస్చైర్మెన్ బుడిగం నానితో కలిసి రుణమాఫీ అయిన రై తులకు తిరిగి కొత్త రుణాలను మంజూరు చేసి చెక్కులను అందించారు.ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ సంఘంలో మొత్తం 2380 మంది రైతులు ఉండగా ఇప్పటివరకు 1500 మంది రైతులకు రూ.7 కోట్లు మంజూరు చేసిందన్నారు.వివిధ కారణాల వల్ల మాఫీ కానీ రైతులకు ఆగస్టు 30 లోపు రైతులందరి రుణాలను ప్రభుత్వం మాఫీ చేస్తుందన్నారు. సాగర్లో నీటి నిల్వ డెడ్ స్టోరేజీలో ఉన్నప్పటికీ మంత్రి ఉత్తమ్కుమార్ రెడ్డి రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఎడమ కాలువ రైతులకు సాగర్ నీటిని విడుదల చేయడం పట్ల రైతులందరి పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యే యమన్నారు.ఈ కార్యక్రమంలో సీఈఓ మంద వెంకటేశ్వర్లు, రైతులు చంద్రశేఖర్రెడ్డి, వెంకట్రెడ్డి, నాగలక్ష్మి, దశరథ, తిరపయ్య, విజయ్, ఉపేంద్రమ్మ, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

18న కోదాడలో బోనాల పండుగ

నవతెలంగాణ-కోదాడరూరల్



పట్టణంలో ఈనెల 18న ఆదివారం ముత్యాలమ్మ తల్లి శ్రావణమాస బోనాలు పండుగ నిర్వహించనున్నట్లు రైతు కమిటీ, ముత్యాలమ్మ కమిటీ పెద్దలు శనివారం అమ్మవారి అలయ ఆవరణలో సమావేశమై నిర్ణయించారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల వేడుకల్లో పట్టణ ప్రజలు, మహిళలు అధికసంఖ్యలో తరలివచ్చి అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకోవాలన్నారు. అనంతరం అమ్మవారి ఆలయంలో ప్రత్యేకపూజ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సమావేశంలో ముత్యాలమ్మ కమిటీ అధ్యక్షులు వట్టివెళ్ళ.రవీందర్రెడ్డి, మాజీ సర్పంచ్ పారా సీతయ్య, చింతలపాటి సైదయ్య వేముల రాముడు,కోట వెంకటేశ్వరరావు, గుండెల సూర్యనారాయణ, గంధంపాండు, నాగయ్య, సన్నీరు మురళి, వెంకయ్య, తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాల పై అవగాహన

నవతెలంగాణ-మద్దిరాల



మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో సైబర్ నేరాలు, గంజాయి, డ్రగ్స్ మత్తుమందులపై, పోలీసు కళాబృందంతో వి ద్యార్థులకు ప్రజలకు శని వారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ శ్రీను నాయక్ మాట్లాడుతూ సైబర్ నేరాలపై, గంజాయి డ్రగ్స్ మత్తు మందులు, గుట్కాపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. .ఈ కార్యక్రమం లో ఎస్సై మధు నాయుడు పోలీస్ సిబ్బంది ఏ ఎస్ ఐ నాగయ్య కస్తూర్బా గాంధీ పాఠశాల స్పెషల్ ఆఫీసర్ కె తేజశ్రీ,, కానిస్టేబుల్ చందు, హెూంగార్డు పాషా కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య గోపయ్య, గురులింగం, క్రిష్ణ,చారి, నాగర్జున పాల్గొన్నారు.

డ్రమ్ సీడర్తో విత్తే పద్ధతిపై అవగాహన

నవతెలంగాణ-పెన్పహాడ్



మండలపరిధిలోని దూపాడు గ్రామంలో రైతు దొంగరి అరవింద్ పంట పొలంలో డ్రమ్స్ సీడర్తో వరి విత్తే పద్ధతిపై గడ్డిపల్లి కేవికే శాస్త్రవేత్త కిరణ్ శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ వాతావరణంలో వస్తున్న మా ర్పుల మూలంగా వర్షాలు సకాలంలో కురవక, నార్లు పోయడం మరియు నాట్లు వేయడం ఆలస్యం అవడం వల్ల వరి దిగుబడులు తగ్గుతు న్నాయని, దీంతో నారును నెల రోజుల పాటు పెంచి నారు పీకి నాటు వేయడానికి అధిక ఖర్చవడమే కాక నీటి వాడకం కూడా అధికమవుతుందన్నారు.కలుపు యజ మాన్యం, నీటి మరియు ఎరువుల యజమాన్యంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెూమ్ సైంటిస్ట్ ఎన్ సుగంది పాల్గొని డ్రమ్ సీడింగ్ టెక్నాలజీ ద్వారా మహిళలకు శ్రమని తగ్గించే విధానాలను, సాంకేతికతలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కేవికే యంగ్ ప్రొఫెషనల్ జి సంతోష్, రైతులు దొంగరి అరవింద్, లక్ష్మి , సైదమ్మ, ముక్కోటి, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయాలి

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి బీసీ డెక్లరేషన్ అమలుచేయలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ వీరబోయిన లింగయ్య యాదవ్ అన్నారు.శనివారం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సూర్యాపేట కలెక్టర్కి అయన ఛాంబర్ కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడాని కి కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ది రామయ్య చేతుల మీద కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అని ప్ర కటించారు కానీ దానిని అమలు చేయకుండా తుంగలో తొక్క ప్రయత్నం అగ్రవర్ణాలు కుట్రలు చేస్తున్నారని పేర్కొన్నారు. తక్షణమే కులగణన చేసి బీసీలకు 42 శాతం బీసీ రిజర్వేషన్లు స్థానిక సంస్థలలో పెంచాలని, దీనికి వ్యతిరేకంగా దాటవేద్దామని జానారెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వ సమావేశంలో వెల్లడించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు కొల కరుణాకర్, టీవీఎస్సు రాష్ట్ర నాయకులు బంటు సందీప్ గౌడ్,బీసీ విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోలో జు మహేశ్ చారి, వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



కల్లుగీత సహకార సంఘం మాజీ చైర్మెన్ మృతికి సంతాపం

నవతెలంగాణ-హుజూర్నగర్

మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ ఎరగాని నాగన్న మామ గుం డుపాపులు మృతి పట్ల శనివారం పలువురు సంతాపం తెలియజేశారు. సంఘం బలోపేతానికి ఆయన చేసిన కృషిని స్మరించుకున్నారు. ఆయన మృతదేహంపై మూడురంగుల జెండా కప్పి పూలమాలలేసి నివాళులర్పించారు. సంతాపం తెలిపిన వారిలో ఐఎన్టీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎరగాని నాగన్నగౌడ్, మాజీ జెడ్పీటీసీ గల్లా వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పట్టణ కార్యదర్శి తన్నీరు మల్లికార్జున్, చిట్యాల అమర్నాథరెడ్డి కోల మట్టయ్య కోలపూడి యోహాన్, కల్లుగీత సంఘం నాయకులు వల్లభదాసు కృష్ణ, తూముల వెంకటేశ్వర్లు, గిరిజ, కస్తాల శ్రావణ్కుమార్, అజీజ్భాషా, మన్సూర్అలీ ఉన్నారు.

తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరునే కొనసాగించాలి

నవతెలంగాణ-సూర్యాపేట



అసెంబ్లీ సమావేశాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విపక్షాలు సహకరిస్తే పొట్టి శ్రీరాములు విశ్వవి ద్యాలయాన్ని సురవరం ప్రతాపరెడ్డి విశ్వవిద్యాలయంగా మార్చు తాననడం సమంజసం కాదని శ్రీ వాసవి సేవా సమితి జిల్లా కన్వీనర్ బచ్చు పురుషోత్తం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం కావాలని కోరుతూ ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణ త్యాగం చేసిన మహా నీయుడు పొట్టి శ్రీరాములు అని,వారి పేరును తొల గించడం ఆయనని అవమానించడమే అని పేర్కొన్నారు. సురవరం ప్రతా పరెడ్డి జ్ఞాపకార్థం ఏదైనా ఒక ప్రాజెక్టుకు వారి పేరు పెట్టి సముచిత రీతిలో గౌరవిం చుకుం దామన్నారు. ఆం ధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చం ద్రబాబు నాయుడు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ ఒప్పించి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరును మార్చకుండా చొరవ తీసుకోవాలని కోరారు.

తల్లిపాలే బిడ్డకు శ్రేష్ఠం

నవతెలంగాణ-తుంగతుర్తి



తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరమని,బిడ్డ పుట్టినప్పటి నుండి ఆరు నెలల వరకు తల్లిపాలు ఇవ్వాలని సిడిపిఓ వెంకటరమణ అన్నారు.శనివారం మండలాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ పోషణ అభియాన్ లో భాగంగా తుంగతుర్తి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో తల్లిపాల వారోత్సవాలను ప్రారంభించి మాట్లాడారు.ఆగస్టు ఒకటి నుండి 7వ తేదీ వరకు తల్లిపాల వారోత్సవాలను నిర్వహించాలని సూచించారు.తల్లిపాలలో రోగ నిరోధక శక్తి తో పాటు అన్ని రకాల పోషకాలు ఉంటాయని ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రులలో ప్రసవించే తల్లులకు తల్లిపాల ప్రాముఖ్యతను తెలియజేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల స్థాయిలోని అంగన్వాడీ టీచర్లు ఆశా వర్కర్లు ఏఎన్ఎంలు తదితరులు ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు.

ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

నవతెలంగాణ-తుర్కపల్లి

మండలపరిధిలోని తిరుమలాపూర్ గ్రామం అంగన్‌వాడీకేంద్రం-2లో శనివారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజరు విజయారాణి మాట్లాడారు.పుట్టిన ప్రతి బిడ్డకు గంటలోపు ముర్రుపాలు తాగించాలన్నారు.ముర్రుపాలు తాగించడం ద్వారా రోగనిరోధకశక్తి ఎక్కువగా వస్తుందన్నారు.ఆరు నెలల వరకు తల్లిపాలనే పట్టించాలన్నారు.అనంతరం ఆరునెలల పాపకు అన్నప్రాసన చేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ఆరే అనిత, తునికి సునీత, సంఘ బంధం అధ్యక్షురాలు వంగ వైదేహి, ఆయా ఇందిరమ్మ,గర్భిణులు, బాలింతలు, తదితరులు, పాల్గొన్నారు.



ముఖ్యమంత్రి సహాయనిధి పేదలపాలిటి వరం

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

ముఖ్యమంత్రి సహాయనిధి పేదల పాలిట వరంలాంటిదని సర్పంచుల ఫోరం మాజీ మండలఅధ్యక్షులు దోసూరు జైపాల్‌రెడ్డి అన్నారు.ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన చెక్కులను శనివారం మండలం చిమిర్యాల గ్రామానికి చెందిన సుర్వి మల్లయ్యకు రూ.60 వేలు,మల్లేపల్లి వీరారెడ్డికు రూ.45 వేలు,మండలోజు లక్ష్మాచారికి రూ.28, 500, కేసాని రాములుకు రూ. 22,500 చెక్కులను అందజేశారు.ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు కేసానిరాజు,సీనియర్ నాయ కులు సుర్వి ముత్యాలు, సుర్వినరేష్, దవుల నవీన్, వర్కల శ్రీకాంత్,కేసాని మల్లేశం, తరుణ్,దేవనగోని అంజయ్య కేసాని స్వామి పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

విద్యుద్ఘాతంతో ఇండ్లు కాలిపోయి ఆర్థిక ఇబ్బంది పడుతున్న మండలములోని చిల్లాపురం గ్రామానికి చెందిన మేకలయాదగిరి కుటుంబానికి శనివారం కాంగ్రెస్ నాయకులు పరసగోని నర్సింహ రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్ర మంలో నాయకులు మెర్గుపెద్దజంగయ్య, బండియాదయ్య, సూరరామ చంద్రయ్య, మెరుగు నాగేంద్రబాబు,మేకలగిరి,మేకల లక్ష్మయ్య,లింగంపల్లి రాజు,మెరుగు సత్యనారాయణ,రామకృష్ణ, మహేష్ పాల్గొన్నారు.

10.11వ తేదీల్లో ఆవాజ్ రాష్ట్ర స్థాయి శిక్షణా తరగతులను జయప్రదం చేయాలి

- ఆవాజ్ జిల్లా అధ్యక్షులు ఎంఏ ఇక్బాల్

నవతెలంగాణ-ఆత్మకూరు ఎం

ఈనెల 10, 11వ తేదీల్లో భువనగిరి పట్టణంలో నిర్వహించనున్న ఆవాజ్ రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతుల అధిక సంఖ్యలో యువతి యువకులు పాల్గొని జయప్రదం చేయాలని ఆవాజ్ జిల్లా అధ్యక్షులు ఎంఏ ఇక్బాల్ కోరారు. శనివారం మండలకేంద్రంలో ఆవాజ్ శిక్షణా తరగతుల ప్రచార పత్రికలను ఆయన విడుదల చేసి మాట్లాడారు. భువనగిరి పట్టణం లోని శ్రీనివాస ఫంక్షన్‌హాల్ (దివ్య)లో రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్టు తెలిపారు.సమాజం ఐక్యంగా నిలపడం కొరకు, దేశ ఐక్యతను చాటే విధంగా ఈ శిక్షణా తరగతులు ఉంటాయన్నారు.మొదటి రోజు ముస్లిం స్వాతంత్ర్య సమరయోధుల ఫొటో ఎగ్జిబిషన్‌ను భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ప్రారంభిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆవాజ్ జిల్లా కార్యదర్శి ఎస్‌కె.లతీఫ్, వృత్తి మండల కన్వీనర్ వేముల భిక్షం, మండలనాయకులు అజీమోద్దీన్,మోలిసాహబ్, జమాల్, రంజాన్, హారున్ తదితరులు పాల్గొన్నారు.



సీఎం దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-అడ్డగూడూర్

ఉద్యోగ క్యాలెండర్ పేరుతో నిరుద్యోగులను మోసం చేసిన సీఎం రేవంత్‌రెడ్డి దిష్టి బొమ్మను బీఆర్‌ఎస్వీఆధ్వర్యంలో అడ్డగూడూర్ మండలకేంద్రంలో శనివారం సీఎం రేవం త్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ కార్యక్రమంలో కార్యక్రమములో బీఆర్‌ఎస్వీ మండల అధ్యక్షులు పయ్యావుల రమేష్, ఉస్మానియాయూనివర్సిటీ నాయకులు బాలెం లబాబు మహాజన్, గూడెపు పరమేష్, నియోజకవర్గ కార్యదర్శి బాలెంల అరవింద్, పట్టణఅధ్యక్షులు గూడెపునరేష్, గూడెపు పరమేష్, బాలెంల పరుశ రాములు, తాళ్లపెల్లి కృష్ణ, నిమ్మల వెంకన్న, కుతాటి గణేష్,పాకమల్లయ్య,వెంకటేశ్ పాల్గొన్నారు.

అర్హులందరికీ గృహజ్యోతి పథకాన్ని వర్తింపజేస్తాం

నవతెలంగాణ-భువనగిరిఅర్బన్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపట్టిన ఆరుగ్యారంటీల పథకాల్లో గృహజ్యోతి పథకాన్ని అర్హులైన వారికి వర్తింపచేస్తామని కౌన్సిలర్ తంగెళ్లపల్లి శ్రీవాణి రవికుమార్ తెలిపారు.శనివారం స్థానిక 35వవార్డులో విద్యుత్ డీఈ ఎస్.మల్లికార్జున్,ఏఈ సాయి కృష్ణతో అవగాహనా సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎలిమినేటికుమార్, ఆంజనేయులు,రాజు,సురేష్, సీతా రేణుక,మంగమ్మ,మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌కు సన్మానం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నూతన ప్రిన్సిపాల్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన పూజారి వెంకటేశ్వర్లుగౌడ్‌ను ఆలేరు గోప(గౌడ్ అఫీషియల్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్) అధ్యక్షులు బొమ్మ కంటి బాలరాజుగౌడ్, గౌరవ అధ్య క్షులు గాజుల రామచంద్ర య్యగౌడ్, దూడల చంద్రమౌళిగౌడ్ సంయు క్తంగా శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ కళాశాల విద్యార్థుల సంఖ్య పెంచుతూ ఉత్తమ ఫలితాలు సాధించడానికి కృషి చేయాలన్నారు.ఇందుకు తల్లిదండ్రుల, సామాజిక సంస్థల సహకారం, ప్రజల సహకారం తీసుకోవాలని కోరారు. తెలంగాణలోనే ఆలేరు విద్యార్థుల్ని అన్ని రంగాల్లో ఉన్నతంగా ఎదగడానికి కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు జూకంటి వెంకటేశ్, రాములు పాల్గొన్నారు.



సాధన మానసిక వికలాంగుల సంస్థ సందర్శన

నవతెలంగాణ-వలిగొండ

మండలంలోని టేకుల సోమారం గ్రామంలోని సాధన మానసిక వికలాంగుల సంస్థను ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ప్రదీప్ అడిషనల్ జూనియర్స్ చందనాలు శనివారం సందర్శించారు.వసతులు ఇక్కడ ఏర్పాట్లు ఏ విధంగా ఉన్నాయో పరిశీలించారు.అనంతరం వారు మాట్లాడుతూ సమాజంలో వికలాంగుల వారికి సేవలు చేసిన సంస్థను కొనియాడారు.మరింత ఎక్కువమందికి సేవలనుఅ ందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మామిడి వెంకట్‌రెడ్డి, ప్యానల్ లాయర్,బార్ అసోసియేషన్ కోశాధికారి, సాయిదీప్ మండల్ లీగల్‌సర్వీసెస్ అథారిటీ బాధ్యులు,కోర్టు సిబ్బంది, పోలీసులు సంస్థ బాధ్యులు మీనాక్షి, కందులకృష్ణమూర్తి,తదితరులు పాల్గొన్నారు.

ముర్రుపాలతో పిల్లలకు రోగనిరోధశక్తి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

పుట్టిన పిల్లలకు ముర్రుపాలు తాగించడం వలన రోగనిరోధక శక్తి పెరుగుతుందని డాక్టరు సరిత అన్నారు.మండలకేంద్రంలో శనివారం 6వ అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలలో భాగంగా అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిడ్డపుట్టిన మొదటి గంటలో తల్లి పాలు పసుపు రంగులోని చిక్కటి పాలు బిడ్డకు అమృతం లాంటివని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్‌ఎంలు ఎ. లక్ష్మీ, ఎ. నిర్మల, అంగన్వాడీ టీచర్లు పుష్పలత, ఝాన్సీ రాణి, ఆయా సరిత, ఆశాలు సంతోష, లక్ష్మిలు పాల్గొన్నారు.

యాదాద్రి చేనేత సహాయ సంచాలకులు మహ్మద్ కమిల్‌ను కలిసిన పద్మశాలి సంఘం నాయకులు

నవతెలంగాణ-రాజపేట

యాదాద్రి భువనగిరి జిల్లా చేనేత సహాయ సంచాలకులుగా నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన మహ్మద్ కామిల్‌ను శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి చేనేత శాలువాతో రఘునాథపురం వాసుల సత్కరించారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ యాదాద్రి భువనగిరి జిల్లా పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గాడి పెల్లి శ్రవణ్ కుమార్, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి యువజన సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ సామల భాస్కర్ లు చేనేత శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు,ఈ సందర్భంగా నూతన చేనేత సహాయ సంచాలకులు మోహమ్మద్ కామిల్ మాట్లాడుతూ ఈనెల ఆగస్టు 7వ తేదీన జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా జాతీయ చేనేత దినోత్సవం పర్వదినాన్ని పునస్కరించుకొని ఉదయం 9 గంటల కు రాయగిరి శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానంకమాన్ నుండి కలెక్టరేట్ కార్యాలయం వరకు అత్యంత వైభవముగా నిర్వహించబోయే చేనేత మహా ర్యాలీని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో డెవలప్‌మెంట్ ఆఫీసర్ ఏ శ్రీనివాస్‌రావు, ఏడిఓ ఎన్.కిషన్ నాయక్ , రఘునాథపురం శ్రీ రఘునాథ మార్కండేయ పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి బల్ల మురళి, పద్మశాలి సంఘం నాయకులు వెంగల్ దాస్ వెంకటేశం, భోగ పాండు, లెగిశెట్టి సత్యనారాయణ బల్ల గణేష్ పాల్గొన్నారు.



పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడిని ఖండించాలి

నవతెలంగాణ-భువనగిరి అర్బన్

సామ్రాజ్యవాద దేశమైన అమెరికా సహకారంతో ప్రస్తుతం పాలస్తీనాపై ఇజ్రాయిల్ చేస్తున్న దాడిని మేధావులు సంఘసంస్కర్తలు యావత్ ప్రజానీకం ఖండించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్, సీపీఐఎంఎల్ జిల్లా కార్యదర్శి రాచకొండ జనార్దన్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏషాల అశోక్ పిలుపునిచ్చారు.శనివారం స్థానిక పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడిని ఖండిస్తూ వామపక్షాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి జోక్యం చేసుకొని శాంతిభద్రతలు కాపాడి శాంతిని నెలకొల్పే బాధ్యత ఐక్యరాజ్యసమితికి ఉందని గుర్తు చేశారు. ఇజ్రాయిల్ అమెరికా పెట్టుబడిదారీ సామ్రాజ్యవాద దేశంతో మమేకమై పాలస్తీనా పై భవిష్యత్ తరాలపై దాడి



చేయడం ఒక తరాన్ని లేకుండా చేయాలని అనుకోవడం దారుణమన్నారు.కేంద్ర ప్రభుత్వం ఇజ్రాయిల్‌కు ప్రత్యక్షంగా కాకుండా పరోక్షంగా మద్దతు తెలుపుతూ పాలస్తీనాపై దాడిని ప్రేరేపిస్తుందని విమర్శించారు. హింస సంస్కృతిని వదిలి పాలస్తీనాను ఇజ్రాయిల్ నుండి కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, బట్టుపల్లి అనురాధ, సీపీఐఎంఎల్ నాయకులు అడివయ్యా, సీపీఐ నాయకులు సోమన సబిత, పుట్ట రమేష్, సీపీఐ(ఎం) నాయకులు దయ్యాల నరసింహ, మాయ కృష్ణ, గడ్డం వెంకటేశ్, కోమటిరెడ్డి చంద్రారెడ్డి, బద్దం వెంకట్‌రెడ్డి, చిక్కనర్సయ్య, బందెల ఎల్లయ్య, వల్దాస్ అంజయ్య, ఈర్లపల్లి ముత్యాలు, వలపుదాసు రాంబాబు, ముసునూరి అశోక్, కే.మంజుల, సాజిద్, రియాజ్ పాల్గొన్నారు.

ఆధార్ కార్డు అన్నింటికి ఆధారమే

- ఆధార్‌కార్డు చేతిలో లేకపోతే అన్ని ప్రభుత్వ పథకాలకు దూరం కావాల్సిందే
- రామన్నపేటలో మూతపడిన ఆదార్ నమోదు కేంద్రం
- కొరవడిన ప్రభుత్వ అధికారుల పర్యవేక్షణ
- 30 రోజుల వరకు కేంద్రం పని చేయదని బోర్డు పెట్టిన నిర్వాహకుడు

నవతెలంగాణ-రామన్నపేట

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆధార్ కార్డే ప్రామాణికంగా అనేక సంక్షేమ పథకాలను ఆధార్ కార్డు తోనే అమలు చేస్తూ ఉండడంతో ఆధార్ కార్డు యొక్క ప్రాముఖ్యత అమాంతం పెరిగిపోయింది. ఆధార్ కార్డు చేతిలో లేకపోతే



అన్ని ప్రభుత్వ పథకాలకు దూరమైనట్టే అని చెప్పవచ్చు. దీంతో మండల ప్రజలు ఆధార్ కార్డును పొందడానికి, ఆధార్ కార్డులో పేరు, వయస్సు, ఫోటో తదితర మార్పులు చేసుకోవడానికి ఆధార్ కేంద్రానికి లైన్ కట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. రోజుకు వందల సంఖ్యలో ఆధార్ కార్డులో మార్పుల చేర్పుల కోసం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయ ఆవరణ ఎనకవైపు ఉన్న కేంద్రానికి రోజు వస్తు రోజుల తరబడి తమ సమయాన్ని వెచ్చించి పనులు చేసుకుని వెళ్తున్నారు. ఈ సందర్భంలో నిర్వాహకులు ఎంత డబ్బు అడిగినా మారు మాట్లాడకుండా ఇచ్చి పోవాల్సిన అనువార్యమైన పరిస్థితులు నెలకొంటున్నాయి. కొన్ని సందర్భంలో నిర్వాహకులు, సిబ్బంది కోపగించుకున్న, దురుసుగా మాట్లాడిన భరిస్తున్నామని పని ముఖ్యమని కొద్దిగా ఓపిక పడితే అయిపోతుందని



ఎందుకు గొడవ అని భరిస్తున్నామని కొందరు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. రామన్నపేట మండల కేంద్రంలో సుమారు 50 వేల పైచిలుకు జనాభా ఉంది. ఆధార్ కేంద్రాలు రెండు ఉండగా స్థానిక పోస్ట్ ఆఫీస్ ఆవరణలో ఉన్న ఆధార్ కేంద్రం ఇటీవలే మూతపడగా, తహసిల్దార్ కార్యాలయ ఆవరణ వెనకవైపు ఉన్న ఒకే ఒక కేంద్రం ఇటీవల వరకు సేవలందించింది. సుమారు నెల రోజుల క్రితం కేంద్ర నిర్వాహకుడు సర్వర్ ప్రాబ్లం ఉందని కేంద్రాన్ని మూసివేశారు. దీంతో ఆధార్ కోసం వచ్చే మండల ప్రజలు పడుతున్న ఇబ్బంది అంతా కాదని చెప్పవచ్చు.. ఆధార్ కార్డు కోసం మార్పుల చేర్పుల కోసం వలిగొండ, చిట్యాల, నల్లగొండ తదితర దూర ప్రాంతాలకు వెయ ప్రయాసలకు ఓర్చి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. నిర్వాకుడు ఏర్పడిన సాంకేతిక సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవడంలేదని సర్వత్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

ఆధార్ కేంద్రం మూసివేయడంతో జనానికి తప్పని ఇబ్బందులు

సీపీఐ(ఎం) మండల కార్యదర్శిబొడ్డుపల్లి వెంకటేశం

గత నెల రోజులుగా ఆదార్ కేంద్రం ప్రజలకు అందుబాటులో లేకుండా తాళం వేసి ఉండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే సిపిఐ(ఎం)పార్టీ ఆధ్వర్యంలో అధికారుల దృష్టికి తీసుకువెళ్ళాం గత నెల నుండి కేంద్రం నడపకుండా సిపిఐ(ఎం)పార్టీ పై బురదజల్లేలా నిర్వాహకుడు వ్యవహరించడం సరికాదు. వెంటనే అధికార యంత్రాంగం స్పందించి ఆధార్ కేంద్రం వినియోగంలోకి తేవాలి. లేని పక్షంలో ప్రజల మేలు కోసం పోరాటం తప్పదు.

ప్రశ్నించినా, విన్నవించినా ఎదురుదాడులు

మండల కేంద్రంలోని ఒకే ఒక ఆధార్ నమోదు సేవా కేంద్రాన్ని మూసివేసారని, ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ప్రజల ద్వారా తెలుసుకున్న స్థానిక సీపీఐ(ఎం) నాయకులు ఇటీవల మూతపడిన ఆధార్ కేంద్రాన్ని పరిశీలించి, పునరుద్ధరించాలని, ప్రజల కష్టాలను తీర్చాలని డిమాండ్ చేస్తూ స్థానిక తహసిల్దార్ లాల్ బహదూర్ కు వినతి పత్రం అందించారు. వినతి పత్రాన్ని స్వీకరించిన తహసీల్దార్ పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. ఏజెన్సీ ద్వారా నడపబడే ఆధార్ కేంద్ర నిర్వాకుడుని పిలిపించి ఎందుకు కేంద్రాన్ని మూసివేసావ్? బోర్డు ఎందుకు పెట్టావని ప్రశ్నించగా ఏమీ మాట్లాడకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విశ్వసనీయ సమాచారం. పార్టీ ధర్నా చేస్తే భయపడాలా అంటూ నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తూ అనంతరం తిరిగి సీపీఐఎం, మరికొందరు బెదిరించడం వల్లే ఆధార్ నమోదు కేంద్ర బహిష్కరణ అని రాసి ఉన్న వాల్ పోస్టర్ ను ఏర్పాటు చేయడంతో సమస్యను పరిష్కరించాలని వినతి పత్రం అందజేసిన వారిపైనే నిర్వాహకుడు ఇలా ఎదురు దాడి చేయడం ఏంటని పలువురు ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఏదైనా సాంకేతిక సమస్య ఉంటే ఉన్నతాధికాలకు దృష్టికి తీసుకెళ్లాలి కానీ ప్రశ్నించిన వారిపైన ఎదురు దాడి చేయడం అంటే ఇది దుర్మార్గమని, అధికారులు స్పందించి ఆధార్ కార్డును కేంద్రాన్ని పునదురించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

సాంకేతిక సమస్య నిజమే
తహసీల్దార్ లాల్‌బహదూర్

స్థానిక ఆధార్ నమోదు కేంద్రంలో సాంకేతిక సమస్య తలెత్తిన మాట వాస్తవమే అయినప్పటికీ ఈ విషయాన్ని మాకు తెలియచేయకుండానే నిర్వాహకుడు మూసి వేయడం సరికాదు. నిర్వాహకుడి ద్వారా వివరాలు సేకరించి ఆధార్ నమోదు కేంద్రంలో తలెత్తిన సమస్యను పరిష్కరించాలని జిల్లా ఉన్నత అధికారులకు నివేదిక పంపించాం. నిర్వాహకుడు మాటతీరు ప్రజలతో వ్యవహరించే విధానం సరిగ్గా లేదనే ఆరోపణలు వినవస్తున్నాయి. సాంకేతిక సమస్య ఏర్పడితే జిల్లా అధికారులకు తెలియజేసి సాంకేతిక సమస్యను బాధ్యతతో పరిష్కరించుకోవాలి కానీ, నిర్లక్ష్యంగా హరించడం సమస్యలకు దారితీస్తుంది.

ఎల్‌ఆర్‌ఎస్‌ను క్షేత్రస్థాయిలో అమలుకు చేయాలి

- కలెక్టర్ హనుమంతు కే.జెండగే

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీం ద్వారా భూముల క్రమబద్ధీకరణకు కలెక్టర్లు తగిన చర్యలు తీసుకోవాల డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, రాష్ట్ర రెవెన్యూ సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లకు సూచించారు.శనివారం వారు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖల ప్రిన్సిపల్ సెక్రెటరీ దానం కిషోర్, రాష్ట్ర ల్యాండ్ రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, రాష్ట్ర పంచాయతీరాజ్ సెక్రెటరీ లోకేష్, ఉన్నతాధికారులతో కలిసి ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీమ్ దరఖాస్తులకు సంబంధించిన భూముల క్రమబద్ధీకరణపై చేపట్టాల్సిన విధి విధానాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లకు పలు సూచనలు, సలహాలు అందించారు. ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీమ్‌దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిష్కరించడానికి టీములను ఏర్పాటు చేయాలని కలెక్టరు హనుమంత్ కే జెండగే అధికారులను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ రెవెన్యూ, పంచాయితీ, మున్సిపాలిటీ, నీటిపారుదల అధికారులతో సమావేశమై మాట్లాడుతూ ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తుల క్రమబద్ధీకరణపై సమీక్షిస్తూ జిల్లాలోని మున్సిపల్, గ్రామపంచాయతీ పరిధిలలోని ఎల్‌ఆర్‌ఎస్. దరఖాస్తుల క్రమబద్ధీకరణ పారదర్శకంగా చేపట్టాలన్నారు. దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి మార్గదర్శకాలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రెవెన్యూ, టౌన్ ప్లానింగ్ సూపర్వైజరు, పంచాయితీ సెక్రెటరీలతో కలిపి టీముల ఏర్పాటుతో క్షేత్రస్థాయిలో దరఖాస్తులను పరిశీలిస్తామన్నారు.దరఖాస్తులో పేర్కొన్న భూములు ప్రభుత్వ దేవాదాయ, వక్ఫ్, అసైన్డ్ ల్యాండ్, శిఖం, చెరువుల పరిధిలో వున్నాయా..లేదా అని పరిశీలించడం జరుగుతుందని, టీముల వద్ద వుండే మొబైల్ యాప్‌ల ద్వారా జీపిఎస్ ద్వారా పరిశీలించి పంపే వివరాలను నీటిపారుదల, రెవెన్యూ, టౌన్ ప్లానింగ్ అధికారులు పరిశీలిస్తారని, దశలో తహశీలుదార్లు పరిశీలిస్తారని, అనంతరం టౌన్ ప్లానింగ్ అధికారులు లేదా పంచాయితీ అధికారులు మాస్టర్ ప్లాన్, రోడ్ల విస్తరణ నిబంధనలు, జోనల్ నిబంధనలను పరిశీలించి అన్ని సవ్యంగా ఉంటే ఫీజును నిర్ణయించడం జరుగుతుందని, దరఖాస్తుదారులు నిర్ణీత ఫీజు చెల్లించాక స్థానిక సంస్థల అదనపు కలెక్టరు, మున్సిపల్ కమిషనర్ల స్థాయిలో పరిశీలించడం, దరఖాస్తులో లోపాలు ఉంటే తిరస్కరించడం జరుగుతుందని, ఆమోదించిన దరఖాస్తులను జిల్లా కలెక్టర్లు పరిశీలించి ఆమోదించడం జరుగుతుంది కాబట్టి టీములు క్షేత్రస్థాయిలో ఇచ్చే నివేదికలు కీలకమైనవని, కాబట్టి సరైన టీముల ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు రెవెన్యూ కలెక్టరు పి బెన్షాలోమ్, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు కె.గంగాధర్, ఆర్డీఓలు అమరేందర్,శేఖర్‌రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి సునంద, జిల్లా నీటిపారుదల శాఖ అధికారి నర్సింహ, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు పాల్గొన్నారు.



గంధమల్ల రిజర్వాయర్ పనులను ప్రారంభించాలి

నవతెలంగాణ-రాజపేట

మండలంలో గంధమల్ల రిజర్వా యర్‌ను తక్షణమే పనులు ప్రారంభి ంచాలని, జిల్లాలో పెండింగ్ కాలువలను పూర్తి చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు డిమాండ్ చేశారు.రాజపేట మండలం బొండుగుల గ్రామంలో శనివారం ఆ పార్టీ శాఖ నిర్మాణ మహాసభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొండుగుల గ్రామంలో ఇండ్లు లేని నిరుపేదలు ఎంతోమంది ఉన్నారని, వారికి ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం లేక వృద్ధులు చాలా ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని,వెంటనే బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో జెడ్పీటీసీకి, ఎంపీటీసీలకు, సర్పంచులకు, వార్డుసభ్యులకు సీపీఐ అభ్యర్థులు పోటీ చేయాలని కోరారు. అనంతరం జిల్లా నాయకులు కొల్లూరి రాజయ్య, రాజపేట మండల కార్యదర్శి చిగుళ్ల లింగం.మాట్లాడారు. గ్రామంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ కార్యదర్శిగా కొల్లూరి రాములు సహాయ కార్యదర్శిగా పుట్టా గణేషు కార్యవర్గ సభ్యులుగా పుంజాల రాజు దళిత సంఘాల నాయకుడిగా ముక్క శ్రీశైలం రైతు సంఘం నాయకులు దర్శనంశ్రీను, బాల్య కరుణాకరు ముక్క పోచయ్య తరిగొప్పుల ఉప్పలమ్మ వీరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యవర్గ సభ్యులు రచ్చ నర్సింలు నమిలే జీడిపల్లి ఉప్పలరెడ్డి పాల్గొన్నారు.

మైనారిటీ గురుకుల పాఠశాలకు సీలింగ్‌ఫ్యాన్లు అందజేత

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

భువనగిరి పట్టణంలోని మైనారిటీ గురుకుల పాఠశాలకు రెడ్ క్రాస్ భువనగిరి డివిజన్ కమిటీ డైరెక్టర్ , డాక్టర్. ర్యాకల శ్రీనివాస్ విద్యుత్ ఫ్యాన్లను అందజేశారు.శనివారం మైనార్టీ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ గంద్ర శ్రీకాంత్ అధ్యక్షతన సమావేశం నిర్వహించగా ముఖ్యఅతిథిగా రెడ్‌క్రాస్ జిల్లా కమిటీ వైస్‌చైర్మెన్ దిడ్డి బాలాజీ, డివిజన్ కమిటీ చైర్మెన్ సద్ది వెంకట్‌రెడ్డి మాట్లాడారు. మైనారిటీ రెసిడెన్షియల్ పాఠ శాలలో చదువుతున్న విద్యా ర్థులు ఈ విద్యా సంవ త్సరంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ముగ్గురు విద్యా ర్థులు 10 జీపీఏను సాధి ంచారన్నారు.ఇది హర్షించ దగ్గవిషయమన్నారు. ప్రభు త్వం ద్వారా నడిచే ఈ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మంచి సౌకర్యాలు అందిస్తూ వారికి విద్యపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ కనబరచడం అభినందనీ యమన్నారుఅనంతరం ర్యాఖల శ్రీనివాస్‌ను పాఠశాల ప్రిన్సిపాల్, పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మెన్, రెడ్‌క్రాస్ జిల్లా కమిటీ డైరెక్టర్ షేక్ హమీద్ పాషా సన్మానించారు.ఈ కార్యక్రమంలో టౌన్‌కమిటీ కన్వీనర్ పురుషోత్తంరెడ్డి, ఎస్.మల్లేశ్, సుజావుద్దీన్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

నవతెలంగాణ-బొమ్మలరామారం

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఏసీడీపీఓ కె.రమ అన్నారు. మండలంలోని చౌదర్‌పల్లి గ్రామాలలో శనివారం అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిపాల వార్షికోత్సవాల్లో భాగంగా, చిన్నారులకు అన్నప్రసాన, చిరుధాన్యాల ప్రాముఖ్యత, రక్తహీనతపై అవగాహనా కార్య క్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. చిరుధాన్యాలతో అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని తెలిపారు.అంగన్‌వాడీకేంద్రాల్లో అందించే పోషకాహారాన్ని మహిళలు తీసుకోవాలన్నారు. . ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ అన్వరున్నిస బేగమ్, అంగన్వాడీ టీచర్ వరమ్మ, ఆశావర్కర్ పాల్గొన్నారు.



గీత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిస్తాం

- కేజీకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులుబోలగాని జయరాములు

నవతెలంగాణ-వలిగొండ

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కల్లుగీత కార్మిక ఉద్యమాలలో పనిచేస్తూ అమరులైన అమరులు బొమ్మగాని ధర్మభిక్షం, బైరు మల్లయ్య, తొట్ల మల్సూర్,సూదగాని ఎట్టయ్య లాంటి ఎందరో అమరవీరులు కల్లుగీత కార్మికుల సంక్షేమం కోసం వారి అభివృద్ధి కోసం తమ జీవితాలను త్యాగం చేసిన వారిని స్మరిస్తూ వారు చూపిన మార్గంలో యాదాద్రి భువనగిరి జిల్లాలో కల్లుగీత కార్మిక సంఘం కార్మికుల సమస్యలపై సమరశీల ఉద్యమాలు నిర్వహిస్తామని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బోలగాని జయరాములు అన్నారు. శనివారం వలిగొండ పట్టణంలోని శివశక్తి ఫంక్షన్‌హాల్‌లో కేజీ కేఎస్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన అమరుల యాది సభ పలుసం స్వామి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా జయరాములు మాట్లాడారు.రాష్ట్రంలో సుమారు ఐదు లక్షల కుటుంబాలు కల్లుగీత వృత్తిపై ఆధారపడి ఉన్నాయని. కల్లుగీత కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం ఏ ప్రభుత్వాలు కూడా సంపూర్ణ ప్రయత్నాలు చేస్తలేవన్నారు.వారిని ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తున్నారని వారికి హామీల వరకే పరిమితం అవుతున్నారన్నారు. అభివృద్ధి కోసం సంక్షేమం కోసం అధిక నిధులు కేటాయించకపోవడం వృత్తి రక్షణకు ఆధునీకరణ చేయకపోవడంతో కల్లుగీత వృత్తిలో గీతా కార్మికులు క్రమంగా తగ్గుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో కేజీకేఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య,మండల అధ్యక్షులు పబ్బతి మల్లేశం, మండల నాయకులు కొండూరు సత్తయ్య, కొండూరు అంజయ్య, పలుసం లింగం, బంధారపు ధనంజయ, గాజుల వెంకటేశం, గంధమల్ల గోపాల్, పలుసం చంద్రమౌళి, శంకరయ్య, లోడే మల్లేశం ,మద్దెల మారయ్య పాల్గొన్నారు.



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

యాదగిరిగుట్ట మండలం మైలార్‌గూడెం శనివారం, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చేతుల మీదగా సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులు అంద జేశారు. అల్లం రాము రూ.60 వేలు, గోపాల హరిప్రసాద్‌కు రూ.20,000, బండి వీరమ్మకు రూ.42వేల చెక్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు బండి అశోక్, మాజీ సర్పంచ్ పుప్పాలనర్సింహులు, మాజీ ఉపసర్పంచ్ కాదూరి కృష్ణ, గ్రామ శాఖ అధ్యక్షుడు భానుచందర్ పాల్గొన్నారు.



దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

2024-25 విద్యా సంవత్సరానికి జిల్లాలోని ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలో ఐదవ తరగతి నుంచి పదవ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు ప్రీ మెడికల్ వేతనాల కోసం (ఫ్రెష్, రెన్యువల్) ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్ కులములు అభివృద్ధి అధికారి ఎం. జైయపాల్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో కోరారు. జిల్లాలో 100శాతం ప్రీ మెట్రిక్ ఉపకార వేతనాలకు ఆన్లైన్లో దరఖాస్తు నమోదు చేయుటకు మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు కృషి చేయాలన్నారు. విద్యార్థులు ఉపకార వేతనాలు నమోదు ప్రక్రియ ప్రీ మెట్రిక్ కోసం వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

గుండ్రాంపల్లి పెట్రోల్ బంకులో చోరీ



నవతెలంగాణ-చిట్యాల

మండలంలోని గుండ్రాంపల్లి గ్రామ శివారులో జాతీయ రహదారి పక్కన గల హెచ్ పి పెట్రోల్ బంకులో శుక్రవారం అర్ధ రాత్రి ముగ్గురు యువకులు చోరీ చేసి 45 వేల నగదును, సెల్ ఫోన్‌ను ఎత్తుకెళ్లారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గుండ్రాంపల్లి గ్రామ పరిధిలోని హెచ్ పి ప్రెటోల్ బంకులోకి శుక్రవారం అర్థ రాత్రి ముగ్గురు యువకులు బైక్ పై వచ్చారు. అర్థరాత్రి రెండు గంటల సమయం కావటంతో బంకులో పనిచేసే సిబ్బందిలో ఒకరు కార్యాలయంలో నిద్రిస్తుండగా మరొకరు బంకు బయటనే నిద్రిస్తున్నారు. దీంతో కార్యాలయంలోకి ప్రవేశించిన యువకుడు అక్కడ నిద్రిస్తున్న వ్యక్తి జేబులో ఉంచిన సుమారుగా నలభై ఐదు వేలకు పైగా నగదును, ఒక సెల్ ఫోన్ ఎత్తేకెళ్లాడు. వెంటనే మెల్కోని గుర్తించిన పెట్రోల్ బంకు సిబ్బంది యువకులపై ప్రతిఘటించేందుకుగాను ప్రయత్నించిన్నప్పటికి తప్పించుకుని తీసుకువచ్చిన బైక్ పై పారిపోయారు. చోరీ జరిగిన సంఘటన పెట్రోల్ బంకులోని సీసీ కెమెరాలో రికార్డు అయ్యింది. ఈ మేరకు శనివారం పెట్రోల్ బంకులో పనిచేసే సిబ్బంది చిట్యాల పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ప్రమాదాలకు నిలయంగా స్వర్ణగిరి దారి రోడ్డు

- సూచికబోర్డులు ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-భువనగిరి అర్బన్

భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని స్వర్ణగిరి ఆలయానికి వెళ్లే దారి రోజు ప్రమాదాలకు నిలయంగా మారింది. శనివారం వరంగల్ హైదరాబాద్ జాతీయ రహదారిపై వరంగల్ నుంచి స్వర్ణగిరికి వెళ్తున్న కారు అకస్మాత్తుగా బ్రేక్ వేయడంతో వెనుక నుండి వచ్చిన ద్విచక్రవాహనం ఢీ కొట్టింది. ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. నిత్యం ఈ రహదారిలో అనేక ప్రమాదాలు జరుగు తున్నాయి. రాష్ట్రం నలుమూలల నుండి అధికసంఖ్యలో ప్రజలు ఈ దేవాలయానికి పోటెత్తుతున్నారు.యాజమాన్యం సూచిక బోర్డులను ఏర్పాటు చేయకపోవడంతోనే అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. జాతీయ రహదారికి ఇరువైపులా సర్వీస్‌రోడ్లు లేకపోవడంతో ప్రమాదాలకు నిలయంగా మారుతుంది.స్వర్ణగిరి యాజమాన్యం చొరవ తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

ఆధారం లేని ఆరోపణలు మంచిది కాదు

- ప్రతిపక్షాలు ఆలేరు అభివృద్ధికి సహకరించాలి

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

ఆధారం లేని ఆరోపణలు మంచిది కాదని ప్రతిపక్షాలు ఆలేరు అభివృద్ధికి సహకరించాలని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. శనివారం గుట్టలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.తొమ్మిది రోజుల పాటు జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో అన్ని శాఖల పద్దుల పై పూర్తి స్థాయిలో చర్చలు కొనసాగాయని తెలిపారు.ఆలేరు నియోజకవర్గంలో తాగు, సాగు నీరు అందలేదన్నారు.అదేవిధంగా నియోజకవర్గ అభివృద్ధికి నోచుకోలేదన్నారు. నవాబ్‌పేట రిజర్వాయర్ ద్వారా నియోజకవర్గానికి నీరందించాలని ప్రతిపాదన చేశామన్నారు.బస్వాపుర్ ప్రాజెక్టు నిర్మాణం కోసం నియోజకవర్గంలోని పలుతండాలు, గ్రామాల ప్రజలు భూములు కోల్పోయారన్నారు.ఇంకా బాధితులకు నష్టపరిహారం అందలేదని,వారికి నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.గంధమల్ల చెరువు అభివృద్ధి చేసి పెద్దగా చేస్తే 10మండలాల వరకు సస్యశామలం అవుతుందన్నారు.గంధమల్ల ప్రాజెక్టును 1.3 టిఎంసి,2 టిఎంసిల,వరకు ప్రాజెక్ట్ నిర్మాణం చేయాలని కోరారు.అదేవిధంగా పలు



ప్రాంతాల్లో మిషన్ భగీరథ నీళ్ల అందియడం కోసం కూడా చర్యలు చేపట్టాలన్నారు. 1800కోట్లు రూపాయల తో యాదగిరిగుట్ట అభివృద్ధి జరిగిన స్థానికులు ఎవరు సంతోషంగా లేరన్నారు.యాదాద్రి అభివృద్ధి పేరుమీద భూములు గుంజుకోవడం జరిగిందని వారికి ఇప్పటికి పారితోషికం ఇవ్వలేదన్నారు. రైతు బీమా, రైతు భరోసా,కళ్యాణలక్ష్మీ షాదీముబారక్ చెక్కులు, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను, ఎల్‌ఓసి చెక్కులను ఎప్పటికప్పుడు ౦ ప్రజలకు అందిస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆలయాల కోసం మాట్లాడితే యాదాద్రి ఆలయం కోసం మాట్లాడినట్టు మాటలను వక్రీకరించి బీజేపీ నాయకులు చేసిన ధర్నాను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.ఎన్నడూ యాదగిరిగుట్ట అభివృద్ధి కోసం మాట్లాడని నాయకులు ఇప్పుడు మాట్లాడడం విడ్డురంగా ఉందన్నారు.యాదాద్రిలో నుతంగా 1000గదులతో సత్రం నిర్మాణం చేయాలని సంబంధింత మంత్రిని కోరామన్నారు.యాదాద్రి ఆలయంలో అవినీతి అధికారులు,ఉద్యోగుల ను ఉపేక్షించేది లేదన్నారు.నిరంతరం ప్రజల్లో ఉంటూ,అభివృద్ధి, సేవలు చేస్తుంటే నిరాదరణ లేని ఆరోపణలు మంచిది కాదన్నారు.మొదటి తిరుపతిగా అభివృద్ధి చెందుతున్న యాదగిరిగుట్ట ఆలయానికి అందరూ సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో డీసీసీ అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మధు సూదన్‌రెడ్డి, ఈరసారపు యాదగిరి, మున్సిపల్ చైర్మెన్ ఎరుకుల సుధాహేమేందర్‌గౌడ్, నాయకులు గుండ్లపల్లి భరత్, ముఖ్యర్ల మల్లేష్ బందారపు బిక్షపతి పెలిమెల్లి శ్రీదర్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేత

యాదగిరిగుట్ట పట్టణంలో సీఎం సహాయ నిధి చెక్కులను ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పంపిణీ చేశారు.మొదటి రోజు బొమ్మలరామారం79, తుర్కపల్లి63, యాదగిరిగుట114,రాజపేట76 మండలాలకు చెందిన లబ్దిదారులకు చెక్కులు అందజేశారు.



సామాజిక ఆరోగ్యకేంద్రంలో వేధిస్తున్న వైద్య సిబ్బంది కొరత

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు ప్రభుత్వ వైద్య విధాన పరిషత్ సామాజిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది కొరత తీవ్రతరమైంది. వాతావరణంలో మార్పులతో పాటు వర్షాకాల పరిస్థితులు ఏర్పడడంతో సీజనల్‌వ్యాధుల సంఖ్య పెరిగింది.అందుకనుగుణంగా వైద్య సిబ్బంది లేకపోవడంతో ఉన్న సిబ్బందికి తిప్పలు తప్పడం లేదు.రోజురోజుకు ప్రభుత్వాస్పత్రిలో పేషెంట్ల సంఖ్య పెరుగుతుండడంతో అటు డాక్టర్లు, ఇటు సిబ్బంది గోస వర్ణనాతీతం.ఆస్పత్రి ఇన్‌చార్జి డాక్టర్ స్వప్నరాథోడ్ వ్యక్తిగత కారణాలవల్ల సెలవులో ఉన్నట్లు తెలుస్తోంది. రిటైర్డ్ డాక్టర్ ప్రసాదరావు, డాక్టర్ పారిజాతం,ఆయూష్ డాక్టర్‌గా రామకోటేశ్వరరావు విధులు నిర్వహిస్తున్నారు. దంత వైద్యురాలు డాక్టర్‌లక్ష్మీ హైదరాబాద్‌కు బదిలీ అయ్యారు. దీంతో వస్తున్న పేషెంట్ల సంఖ్య పెరుగుతుండడంతో పనిభారం మొత్తం నర్సులపై పడుతుంది. రోజువారీగా పేషంట్ ఓపీ పేషెంట్ దాదాపు 300 నుండి 500 వరకు వస్తున్నారు. వ్యక్తిగత కారణాలవల్ల ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ స్వప్నరాథోడ్ సెలవులో , డాక్టర్ స్వప్న లింగమూర్తి, డాక్టర్ రజిని ఎంసీహెచ్ డాక్టర్లు విధులలో చేరారు. ఆస్పత్రిలో వైద్యసేవలు చూసుకుంటున్నారు.జనరల్ డాక్టర్ శ్రీధర్ పనిచేస్తున్నారు. డాక్టర్ రజిని మాట్లాడుతూ డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధుల కేసులు అధికంగా వస్తున్నట్లు తెలిపారు. జనరల్ ఫిజీషియన్‌గా డాక్టర్ శిరీష విధులు నిర్వహిస్తున్నారు. వ్యాపారాలు లేకుండా వస్తున్న పేషెంట్లతో సిబ్బంది తలపట్టుకుంటున్నారు. ఒకానొక సందర్భంలో బెడ్లు సైతం దొరకని పరిస్థితి నెలకొంటుంది. కింద పడకల ఆస్పత్రి ఏర్పాటు చేసి వైద్యులను, నియమించాలని వైద్య సిబ్బందిని పెంచలని, మండల,పట్టణ ప్రజలు కోరుతున్నారు.

30 నెలల్లో ఎస్‌ఎల్‌బీసీ సొరంగం పనులు పూర్తి

- డీ37 ద్వారా 50 వేల ఎకరాలకు సాగునీరు
- ఎస్ఎల్బీసీ పూర్తికి 2200 కోట్ల రూపాయలను విడుదల
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

30 నెలల్లో ఎస్ఎల్‌బీసీ సొరంగం పనులను పూర్తి చేసి నాలుగున్నర లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. శనివారం అయన నల్గొండ జిల్లా, నల్గొండ మండలం, గుండ్లపల్లి గ్రామం వద్ద డి-37 కాల్వ ద్వారా సాగునీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ నాగార్జునసాగర్ ఎడమ కాలువ ద్వారా సాగునీటిని విడుదల చేయడం జరిగిందని, ఇందులో భాగంగా -డీ37 ద్వారా సుమారు 50000 ఎకరాలకు సాగునీరు అందనుందని మంత్రి తెలిపారు. గతంలో తాము అధికారంలో ఉన్నప్పుడే ఈ కాలువలను తవ్వడం జరిగిందని, అప్పటినుండి గత సీజన్లో తప్ప నిరంతరం సాగునీరు ఇచ్చామని తెలిపారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు ద్వారా సాగనీటిని వదలడం వలన రైతుల ముఖాలలో సంతోషం కనబడుతున్నదని తెలిపారు. డి-37తో పాటు డి-41, 42 కాలువల ద్వారా సైతం సాగునీరు ఇస్తున్నామని, అయితే గత సంవత్సరం సాగునీరు విడుదల చేయని కారణంగా కాలువలలో పూడికతో పాటు, కంపచెట్లు పెరిగిపోయాయని, దీన్ని దృష్టిలో ఉంచుకొని తాను సొంతంగా తన నిధులతో 10 మిషన్లను ఏర్పాటు చేసి అన్ని కాలువలలో పిచ్చి మొక్కలను తొలగిస్తున్నామని పేర్కొనరు. నాలుగైదు రోజుల్లో ఏఎంఆర్పి కింద ఉన్న అన్ని కాలువల ద్వారా చెరువులకు నీరు ఇస్తున్నామని ఆయన వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్ఎల్బీసీ పూర్తికి రూ.2200 కోట్ల విడుదల చేసిందన్నారు. యుద్ధ ప్రాతిపదికన 30 నెలల్లో ఎస్ఎల్ బీసీ సొరంగం పనులు పూర్తి చేస్తామని, దీని ద్వారా బ్రాహ్మణవెల్లెంలకు సాగు నీరు అందుతుందన్నారు. అన్ని గ్రామాలు, పట్టణాలకు రోడ్డు సౌకర్యం కల్పించడంలో భాగంగా డబుల్ రోడ్డులను నిర్మిస్తున్నామని, నల్గొండ నుండి గుండ్లపల్లి మీదుగా నిర్మించే డబుల్ రోడ్డుకు రైతులందరూ సహకరించాలని కోరారు. ఎస్ఎల్బిసి సొరంగం మిషన్ విడిభాగాల విషయమై అమెరికా కంపెనీతో మాట్లాడి యంత్ర పరికరం తెప్పించనున్నట్లు తెలిపారు. విదేశీ సహకారంతో నల్గొండ జిల్లాలో పరిశ్రమలుఏర్పాటుచేసి యువతకు ఉపాధి కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో. అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మాజీ జెడ్పీటీసీ లక్ష్మయ్య, ఎస్ ఈ శ్రీనివాసరెడ్డి, నల్గొండ మున్సిపల్ చైర్మెన్, వైస్ చైర్మెన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, అబ్బగోని రమేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



రైతులెవ్వరూ సాగునీటిని మళ్లించుకోవద్దు

- వారంరోజుల్లో అన్ని ట్యాంకులను నింపుతాం
- అధికారులు కావాల్సిన ముందస్తు చర్యలు తీసుకోవాలి
- కలెక్టర్ నారాయణరెడ్డి

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

నాగార్జునసాగర్ నీటితో జిల్లాలోని అన్ని చెరువులు నింపనున్న దృష్ట్యా రైతులెవరు సాగునీటిని మళ్ళించుకోకూడదని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి కోరారు. శనివారం ఆయన నాగార్జునసాగర్ నీటి వినియోగం పై రెవెన్యూ, పోలీస్,ఇరిగేషన్, మండల స్థాయి అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. నాగర్జునసాగర్ ఎడమ కాలువ ద్వారా రాష్ట్ర మంత్రులు శుక్రవారం సాగునీటిని విడుదల చేసిన దృష్ట్యా శనివారం నుండే జిల్లాలోని అన్ని ట్యాంకులను నీటితో నింపనున్నట్లు చెప్పారు. ఎడమకాలువ ద్వారా 10 నుండి 11 వేల క్యూసెక్కుల నీటిని వదులడం జరుగుతున్నదని, ఎక్కడైనా చెరువులు, కుంటలు తెగి పోయేందుకు లేదా గండ్లు పడేందుకు ఆస్కారం ఉంటే ముందే గుర్తించి తక్షణమే వాటిని అరికట్టాలని అన్నారు. ముఖ్యంగా రైతులెవరు సాగునీటిని తొందరపడి మళ్లించుకోవద్దని, వారం రోజుల్లో అన్ని ట్యాంకులను నింపుతామని కోరారు. గ్రామపంచాయతీ కార్యదర్శులు తమ పరిధిలోని చెరువులన్నిటిని ఒకటికి రెండుసార్లు తిరిగి పరిశీలించి ఎక్కడైనా తెగిపోయేందుకు ఆస్కారం ఉన్న చెరువులను గుర్తించి తక్షణ చర్యలు చేపట్టాలని, ఈ విషయాన్ని ముందే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని చెప్పారు.నిర్దేశించిన ఆయకట్టు వరకు సాగునీరు వెళ్లాల్సిన అవసరం ఉందని, ఈ విషయంలో స్థానిక ఇంజనీరింగ్ అధికారులు, అలాగే మండల బృందాలు పూర్తి అప్రమత్తంగా ఉండాలన్నారు. లస్కర్ లందరూ కాల్వపై అప్రమత్తంగా పనిచేయాలని ఆదేశించారు. జిల్లాలో ఏ ఒక్క చెరువు తెగిపోవడానికి వీలులేదని, ఎంపీడీవో, తహసిల్దార్,, స్థానిక సబ్ ఇన్స్పెక్టర్లు సాగర్ నీటిని సక్రమంగా వినియోగించు కోవడంలో ముఖ్యపాత్ర వహించాలని, అదేవిధంగా ఆర్డీవోలు, డిఎస్పీలు సైతం ఈ విషయంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శుల ద్వారా ఎప్పటికప్పుడు సాగునీటిని పర్యవేక్షణ చేయాలని ,సాగు నీరు ఎక్కడ దారి మళ్లకుండా చూడాలన్నారు. సంవత్సరం తర్వాత నాగార్జునసాగర్ ఎడమ కాలువ ద్వారా విడుదల చేయడం జరుగుతున్నదని అందువల్ల రైతులు పంటలు పండించుకునేందుకు ఒక చక్కని అవకాశం అని, సాగునీటిని సక్రమంగా వినియోగించుకోవడంలో రైతులతోపాటు, ఇంజనీరింగ్, రెవిన్యూ ,పోలీస్ అన్ని శాఖల అధికారులు సహకరించాలని కోరారు. జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవార్ మాట్లాడుతూ నాగార్జునసాగర్ సాగినీటి సక్రమ నిర్వహణకు గాను పోలీస్ శాఖ తరఫున అవసరమైన పూర్తి సహకారం అందిస్తామని, అంతేకాక బందోబస్తును ఏర్పాటు చేస్తామని తెలిపారు. మండల స్థాయిలో ఎస్ఐలు, ఇతర పోలీసు అధికారులు చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందేలా సహకరించాలని ఆదేశించారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు చీఫ్ ఇంజనీర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎడమ కాలువ నుండి సాగునీటి విడుదలను ప్రతిరోజు పెంచుకుంటూ పోతామని తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచంద్ర, ఆర్డీవోలు, నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.



పబ్లిక్ క్లబ్‌ను ఫ్యామిలీ క్లబ్‌గా మారుస్తాం

- పబ్లిక్ క్లబ్ నూతన ప్రధాన కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



పబ్లిక్ క్లబ్‌ను సభ్యులు, ప్రజల సహకారంతో ఫ్యామిలీ క్లబ్ గా మారుస్తామని నూతనంగా ఎన్నికైన పబ్లిక్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి అన్నారు. సూర్యాపేట పబ్లిక్ క్లబ్ నూతన కమిటీ ఎన్నికలు శనివారం స్థానిక క్లబ్ ఆడిటోరియంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డిఓ, పబ్లిక్ క్లబ్ గౌరవ అధ్యక్షులైన వేణుమాధవ్ నూతన కమిటీ ఎన్నికను నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శిగా కొప్పుల వేణరెడ్డి, ఉపాధ్యక్షులుగా మర్రు హనుమంతరావు, సహయ కార్యదర్శిగా బొల్లెద్దు దశరథ, కోశాధికారిగా కాక్కిరేణి శ్రీనివాస్,కార్యవర్గ సభ్యులుగా శనగని రాంబాబు గౌడ్, పోలెబోయిన నర్సయ్య యాదవ్, గవ్వకేశవ్ రెడ్డి, ఫరిదుద్దీన్ అహమద్, నిమ్మల వెంక టేశ్వర్లు,బత్తిన వెంక టేశ్వర్లు, రాచకొండ శ్రీనివాస్, గవ్వ కృష్ణారెడ్డి, చల్ల సత్యనారాయణలను క్లబ్ సభ్యులు పెద్దసంఖ్యలో పాల్గొని నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో క్లబ్ నూతన ప్రధాన కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి మాట్లాడుతూ అంతా కలిసి పబ్లిక్ క్లబ్ అభివృద్ధి కోసం కలిసి మెలిసి పనిచేద్దామని చెప్పారు. గతంలో తాను క్లబ్ ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన సమయంలో దుకాణ సముదాయం నిర్మాణం చేసానని తెలిపారు. షటిల్ కోర్టు నిర్మాణం చేసి 300 మంది ప్రముఖులకు 25000/-లతో సభ్యత్వం ఇచ్చామని పేర్కొన్నారు. గతంలో పనిచేసిన కమిటీ నిధులను దుర్వినియోగం చేసిందన్నారు. గతంలో చేసిన ఖర్చులకు సంబంధించిన జమ ఖర్చుల వివరాలు తమకు అందిన తర్వాత పరిశీలన చేస్తామని పేర్కొన్నారు. మాజీ మంత్రి, నియోజకవర్గం ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి సహకారంతో పబ్లిక్ క్లబ్ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం నుండి నిధులు తీసుకుని వస్తామని స్పష్టం చేశారు. నూతనంగా ఎన్నికైన క్లబ్ ప్రధాన కార్యదర్శిని,సభ్యులను నాయకులు, అభిమానులు పూలమాలలతో, శాలువాలతో ఘనంగా సన్మానించారు.

యర్రవరం సహకార సంఘంలో గోల్‌మాల్

- 66 మంది రైతు రుణాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయని వైనం
- లబోదిబోమంటున్న రైతులు

నవతెలంగాణ-కోదాడరూరల్

మండలపరిధిలోని యర్రవరం సహకార సంఘంలో 66 మంది రైతుల రుణాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయకపోవడంతో పెద్ద దుమారం లేచింది. రైతులు అధికారులను సంవత్సరం రెండు సంవత్సరాలు తీసుకున్న రుణాలను ఎందుకు నమోదు చేయలేదని



ప్రశ్నించారు.రాష్ట్రంలో దేశంలో ఉన్న అధికారుల అందరికీ ట్రాన్స్ఫర్లు ఉంటాయి కానీ సహకార సంఘ అధికారులు సీఈవోలకు ట్రాన్స్ఫర్లు లేకపోవడంతో సహకార సంఘ కార్యాలయంలో ఆడింది ఆట పాడింది పాటగా తయారైంది. వాళ్లకు అనుకోవుగా ఉన్న సిబ్బందిని ఏర్పాటు చేసుకొని ఇష్టను సారంగా వ్యవహరిస్తున్నారు అన్నదానికి ఇదొక ఉదాహరణగా మిగులుతుంది. మండల పరిధిలోని యర్రవరం గ్రామంలో నీ పిఎసిఎస్ కార్యాలయంలో 1080 మంది సభ్యులు రుణాలు తీసుకోగా వారిలో భిక్యా తండా గ్రామం నుండి 304 మంది, ఎర్రవరం గ్రామం నుండి 420 మంది రామలక్ష్మీపురంగ్రామం నుండి 360 మంది సహకార సంఘం నుండి రుణాలు తీసుకున్నారు. వారిలో ఇప్పటివరకు 449 మందికి రుణమాఫీ జరిగింది. ఇదిలా ఉంటే బిక్యతండా గ్రామంలోనే 304 మంది లో సుమారు 40 మందికి పైగా సహకార సంఘంలో రుణాలు ఇచ్చి వాటిని ఆన్లైన్లో నమోదు చేయలేదు. దీంతో బిక్యా తండ గ్రామానికి చెందిన గుగులోతు సుజాత 80000 రుణం తీసుకుంది. 13000 వడ్డీ అయినది 93000 రుణం ఉండగా. ఆమె పేరును ఆన్లైన్లో నమోదు చేయలేదు. దీంతో ఆమెకు రుణమాఫీ కాలేదు. ఏం చేయాలో పాలు పోక పిఎసిఎస్ కేంద్రానికి వెళ్లి అధికారులను నిలదీశారు. కొంతమంది డిసిఒ కార్యాలయానికి వెళ్లారు. తీరా అధికారులు ఆరా తీయడంతో సుమారు 66 మంది రుణాలు తీసుకున్న వ్యక్తులను ఆన్లైన్లో నమోదు చేయలేదని అధికారులు తెలుసుకున్నారు. ఈ సంఘటన బయట పడడంతో శుక్రవారం నాడు పిఎసిఎస్ కార్యాలయంలో డైరెక్టర్లతో సమావేశం నిర్వహించి అధికారులను చైర్మన్ ని నిలదీశారని గ్రామస్తులు తెలిపారు. దీంతో డిసిఒ కి 66 మందికి రుణాలు సుమారు 30 లక్షలు మంజూరు చేయాలి అని రాసి పంపించినట్లు తెలిపారు.

66 మంది పేర్లు నమోదు చేయలేదన్న విషయం వాస్తవం
డీసీఓ పద్మ

యర్రవరం పీఏసీఎస్‌లో 66 మంది పేర్లు రుణాలు తీసుకున్న విషయాన్ని ఆన్‌లైన్‌లో నమోదు చేయలేదన్న విషయం మా దృష్టికి వచ్చింది.దీనిపై విచారించి వారిపై కచ్చితంగా చర్యలు తీసుకుంటాం. చైర్మెన్‌ను రిపోర్టు పంపించమని ఇప్పటికే ఆదేశాలు జారీ చేసి ఉన్నాం.

బీసీ డిక్లరేషన్‌ను అమలు చేయాలి



నవతెలంగాణ-మిర్యాలగూడరూరల్

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో కామారెడ్డిలో ఇచ్చిన బీసీ డిక్లరేషన్ హామీని అమలు చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆర్ కృష్ణయ్య ఆదేశానుసారం బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలగాని వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో శనివారం ఆర్డీవో ఆఫీసు ముందు నిరసన తెలిపారు. అనంతరం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందచేసి మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి బీసీలు కీలకపాత్ర పోషించారని అన్నారు. ఎన్నికల్లో ప్రకటించిన విధంగా రాష్ట్రంలో బీసీ కులగణన చేపట్టి 42శాతం బీసీ రిజర్వేషన్లను అమలు చేసి స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలన్నారు. అదేవిధంగా మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని బీసీలకు కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో పల్లా వెంకటయ్య, నక్క నగేష్, జిల్లా వెంకటేశ్వర్లు, సైదులు, రామకృష్ణ, విష్ణు, శ్రీను, రాములు, నాగయ్య, వీరమల్ల సైదులు తదితరులు పాల్గొన్నారు.

స్కేటింగ్ పోటీల్లో శతమన్యుకు కాంస్యం పతకం

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్



హైద్రాబాద్లోని బాచుప్పల్‌లో నిర్వహించిన ఐదవ ఇంటర్ స్కూల్ రోలర్ స్కేటింగ్ చాంపియన్‌షిప్ 2024 పోటీల్లో పట్టణానికి చెందిన బట్టు శతమన్యు కాంస్య వతకం సాధించాడు. పట్టణానికి చెందిన ప్రముఖ గైనకాలజిస్టు రమాదేవి, న్యాయవాది వెంకటేశ్వర్లు దంపతుల కుమారుడు శతమన్యు స్థానిక విశ్వభారతి పాఠశాలలో 4వ తరగతి చదువుతున్నాడు. చిన్నతనం నుంచి స్కేటింగ్‌లో తల్లిదండ్రులు శిక్షణ ఇప్పిస్తుండగా గతంలో పాఠశాల స్థాయిలో జిల్లా స్థాయిలో పలు బహుమతులు సాధించాడు. 9 ఏండ్లలోపు వయస్సు వారి విభాగంలో శతమన్యు ప్రతిభచూపి పతకాలు సాధించాడు. ఈ సందర్భంగా శతమన్యును వలువురు అభినందిస్తున్నారు.

సర్వాయి పాపన్నగౌడ్ జయంతి పోస్టరావిష్కరణ

నవతెలంగాణ-నకిరేకల్

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 వ జయంతి వారోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. శనివారం నకిరేకల్ పట్టణంలోని గౌడ సంఘం భవనం వద్ద జై గౌడ్ ఉద్యమం జాతీయ అధ్యక్షులు వట్టికూటి రామారావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈనెల 11న హైదరాబాద్ రవీంద్ర భారతిలో జై గౌడ్ ఉద్యమం జాతీయ కమిటీ ఆధ్వర్యంలో పాపన్న గౌడ్ జయంతి వారోత్సవాలు నిర్వహించనున్నట్లు చెప్పారు వాటిని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గుండ్రాతి నారాయణ గౌడ్, రంగారెడ్డి జిల్లా యువజన సంఘం అధ్యక్షులు కొండ రాజేష్ గౌడ్, మహబూబ్‌నగర్ జిల్లా యువజనసంఘం అధ్యక్షులు లింగారపు మధుసుధన్‌గౌడ్, నకిరేకల్ కల్లు గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్య క్షులు కొండజానయ్యగౌడ్, ప్రధానకార్యదర్శి చనగాని రవిగౌడ్, కోశాధికారి కొండయాదగిరిగౌడ్, కో ఆప్షన్ సభ్యులుచేవుగోని వెంకన్నగౌడ్, కొండ శ్రీనుగౌడ్, మాదగోని వెంకన్నగౌడ్ పాల్గొన్నారు.



ఎస్‌పీఆర్‌లో మిషన్ పరివర్తన్ ప్రోగ్రాం

నవతెలంగాణ-మిర్యాలగూడ

మాదకద్రవ్యాల రహిత జిల్లాయే లక్ష్యంగా శనివారం పట్టణంలోని ఎస్‌పీఆర్ స్కూల్ నందు మిషన్ పరివర్తన్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు వినియోగించడం వల్ల జీవితం నాశనం అవుతుందన్నారు. మారకద్రవ్యాల వల్ల కలుగు దుష్ప్రభావాలు, సైబర్ నేరాలు, షీ టీం, డయల్-100ల యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. మంచిగా చదివి తల్లిదండ్రుల కలలను నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ కృష్ణయ్య స్కూల్ యాజమాన్యం పాల్గొన్నారు.



'తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరును కొనసాగించాలి'

నవతెలంగాణ-ఆలేరుటౌన్



తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరును యథావిధిగా కొనసాగించాలని ఆర్యవైశ్య మహాసభ సేవాదళ్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు సముద్రాల శ్రీనివాస్ డిమాండ్ చేశారు.ఆలేరు మండలకేంద్రంలో ఆ సంఘం సమావేశం శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం జరిగిన అసెంబ్లీ సమావేశంలో తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరు బదులుగా సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టాలని భావించడం ఎంతమాత్రం సరికాదని చెప్పారు.సురవరంప్రతాప్‌రెడ్డి తెలంగాణకు అందించిన సేవలు చిరస్మరణీయమని, ప్రతాప్‌రెడ్డిని గౌరవించే క్రమంలో పొట్టి శ్రీరాములు పేరును తొలగించడం భావ్యం కాదన్నారు.ఆయన పేరును మరో కొత్త ప్రాజెక్టుకు పెట్టాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఆ మహాసభ యువజనసంఘం జిల్లా కోశాధికారి కస్తూరి వెంకటేష్, సభ్యులు సముద్రాల శివ పాల్గొన్నారు.

మంత్రి కోమటిరెడ్డిని కలిసిన దైద రవీందర్



నవతెలంగాణ-నకిరేకల్

రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని శనివారం నల్లగొండలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ మర్యాదపూర్వకంగా కలిసారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

మున్సిపల్ కార్మికుడు రవి కుటుంబాన్ని ఆదుకోవాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

హుజూర్‌నగర్ మున్సిపల్ పనిచేస్తున్న మున్సిపల్ కార్మికుడు రవి డ్యూటీలో ఉండగా శనివారం ఉదయం మరణించాడు ఆయన కుటుంబాన్ని ఆదుకోవాలని టీఎస్‌టీయూసీ రాష్ట్ర కార్యదర్శి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.మున్సిపల్ చైర్మెన్, కమిషనర్ ప్రభుత్వపరంగా ఆదుకోవాలని కోరారు.ప్రభుత్వం ఆయన భార్యకు ఉద్యోగం వచ్చి ఆదుకోవాలన్నారు.ఆర్థికసాయం అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ గల్లా వెంకటేశ్వర్లు, యూనియన్ కార్యదర్శి మేరీగ దుర్గారావు, సైదులు, జవాన్లు గొడుగు శ్రీను, సీతారాములు, వెంకన్న, దేవ కరుణ, రాంబాయి తదితరులు పాల్గొన్నారు.

పసిప్రాయంలో అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లిపాలే శ్రీరామరక్ష

నవతెలంగాణ-సూర్యాపేట

అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లిపాలే శ్రీరామరక్ష అని మున్సిపల్ చైర్ పర్సన్ పేరుమాళ్ల అన్నపూర్ణ శ్రీనివాస్ అన్నారు. శనివారం స్థానిక 9వ వార్డులోని సైనిక్ పూరి కాలనీలో గల అంగన్వాడి కేంద్రాలలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలలో భాగంగా నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. మహిళా శిశు సంక్షేమ శాఖ, ఆరోగ్యశాఖ, పురపాలక పరిపాలన శాఖ సంయుక్తంగా ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పట్టణంలో మెప్మా రిసోర్స్‌పర్సన్ల భాగస్వామ్యంతో స్వయం సహాయక సంఘాలను భాగస్తులను చేసి వారం రోజుల ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె పిల్లలకు అక్షరాభ్యాసం చేసి అన్న ప్రసన్న చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీల సూపర్వైజర్ పి నాగమణి, అంగన్వాడి టీచర్లు డి ప్రభావతి,పిల్ల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

మునగాల గ్రామ కార్యదర్శిగా చంద్రశేఖర్

నవతెలంగాణ-మునగాల

మునగాల గ్రామపంచాయతీ కార్యదర్శిగా చంద్రశేఖర్ శనివారం బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న సమస్యలను పక్షంరోజుల్లో పరిష్కారం చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.గ్రామ సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.పెన్‌పహాడ్ మండలం నుంచి బదిలీపై ఇక్కడకు వచ్చినట్లు చెప్పారు.



ఎప్పటికప్పుడు గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలి

నవతెలంగాణ-చిలుకూరు



ప్రభుత్వ ఆదేశాలను సారం గ్రామాలలో ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండాలని మండల స్పెషల్ ఆఫీసర్ రామచంద్రయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలో నూతన పదవీ బాధ్యతలు స్వీకరించారు.మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన సదస్సులో ఎంపీడీవో గిరిబాబుతో కలిసి మాట్లాడారు.గ్రామాల్లో ఎప్పటికప్పుడు పచ్చదనం పరిశుభ్రత పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు అంగన్వాడీ టీచర్లు,ఆశావర్కర్లు అందరూ పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ జగదీశ్, గ్రామకార్యదర్శి షరీఫుద్దీన్, సీనియర్ అసిస్టెంట్ ధర్మయ్య, ఆశావర్కర్లు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

వేముల దంపతులను సన్మానించిన మదర్‌డెయిరీ మాజీ చైర్మెన్

నవతెలంగాణ-రామన్నపేట



నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పుష్ప దంపతుల పెండ్లి రోజు సందర్భంగా మదర్ డెయిరీ మాజీ చైర్మెన్ గంగుల కృష్ణారెడ్డి శనివారం హైదరాబాదులోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో కలుసుకొని ఆ దంపతులకు పెండ్లిరోజు శుభాకాంక్షలు తెలిపి శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పున్న జగన్మోహన్, మాజీ ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్ రెడ్డి, కేతేపల్లి మాజీ జెడ్పీటీసీ మల్లికార్జునరావు, చిట్యాల కాంగ్రెస్ అధ్యక్షులు జడల చిన్న మల్లయ్య పాల్గొన్నారు.

కిసాన్ క్రెడిట్ కార్డ్‌ల పట్ల అవగాహన ఏది?

నవతెలంగాణ-హుజూర్‌నగర్

ఉమ్మడి జిల్లాలోని వ్యవసాయ శాఖ అధికారులు కిసాన్ క్రెడిట్ కార్డుల ఉపయోగాల పట్ల రైతులకు అవగాహన కల్పించాలి. పంట సహాయం సకాలంలో అందని పరిస్థితిలో రైతులకు ఈ కిసాన్ క్రెడిట్ కార్డులు ఉపయోగపడతాయి. రైతు సంక్షేమంలో భాగంగానే కిసాన్ క్రెడిట్ కార్డు (కెసిపి) నిబంధనలను సైతం ఇటీవల సరళతరం చేశారు. కిసాన్ సన్మాన్ నిధి కింద రూ6,000 పెట్టుబడి సాయం పొందుతున్న వారంతా కిసాన్ క్రెడిట్ కార్డు పొందడానికి అర్హులయ్యారు. ఇకమీదట ప్రభుత్వాలనుండి అందే సహాయాన్ని లబ్ధిదారుడు ఎప్పుడైనా పొందేలా కార్యాచరణ సిద్ధం చేస్తున్నారు. వర్షాకాలం పంటల ప్రారంభంలో ఎరువులు విత్తనాలు పురుగుమందులు పరికరాలు ముందస్తుగా తీసుకునేందుకు వారికున్న పరిమితి మేర ఈ కార్డు రైతులకు చెల్లుబాటు అవుతుంది.

4.2 లక్షల మందికి అవకాశం..

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సుమారు 10,82,470 మంది రైతులు ఉన్నారు. వీరిలో కిసాన్ కార్డులు ఉన్నవారికి రూపే కార్డులు అందించే అవకాశాలు ఉన్నాయి. అదనంగా రూ 50 వేల నుంచి లక్ష వరకు రుణం పొందవచ్చు. తీసుకున్న రుణం 45 రోజుల్లోపు చెల్లిస్తే వడ్డీ కూడా ఉండదు. ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన అమలు చేసే అవకాశం ఉంటుంది. ఇందులో అన్ని అర్హత నుండి ప్రభుత్వ పథకాల ద్వారా సుమారు 8.27 లక్షల మంది ప్రయోజనాలు పొందుతున్నారు. ఇప్పటికి శాఖపరంగా 3.2 లక్షల వరకు రూపే కార్డులు కిసాన్ క్రెడిట్ కార్డులు పంపిణీ చేశారు. ఇంకా



సుమారు 4.2 లక్షల మంది రైతులకు ఇచ్చేందుకు బ్యాంకులు సన్నద్ధమవుతున్నట్లుగా సమాచారం అయితే పీఎం కిసాన్ సమాన్ ప్రయోజనాలు వర్తించే వారికి మొదటి ప్రాధాన్యం ఉంటుందని సంబంధిత అధికారులు అంటున్నారు.

దరఖాస్తు విధానం ఇలా..

వ్యవసాయ సాగుభూమి ఉండి 18 ఏళ్ల నుండి 70 ఏళ్లలోపు వయసు ఉన్న రైతులు ఈ కార్డు పొందడానికి అర్హులు. తమ దగ్గరలో ఖాతాఉన్న ప్రభుత్వ ప్రైవేట్ బ్యాంకులను సంప్రదించవచ్చు ప్రభుత్వం జారీ చేసిన గుర్తింపు కార్డులతో పాటు ఆధార్ ఓటర్ డ్రైవింగ్ లైసెన్సు తదితర ఏవైనా భూమి పాసు పుస్తకాన్ని తీసుకెళ్లి బ్యాంకుల్లో లేదా మీసేవ కేంద్రాల్లోనూ సంబంధిత దరఖాస్తు పత్రాలు పొందవచ్చు వివరాలన్నీ సరిచూసుకొని సంబంధిత బ్యాంకులు ఐదు సంవత్సరాల కాల పరిమితితో కూడిన కిసాన్ క్రెడిట్ కార్డులు మంజూరు చేస్తాయి కార్డులు పొందిన వెంటనే వ్యక్తిగత రహస్య కోడును ఖాతాదారుడికి బ్యాంకులు తెలియజేస్తాయి రెండున్నర ఎకరాల లోపు ఉన్న రైతులు రెండు లక్షలు అంతకంటే ఎక్కువ భూమి ఉన్న రైతులు మూడు లక్షల వరకు రుణం పొందవచ్చు తీసుకున్న రుణంపై కేవలం ఏడు శాతం వడ్డీ తీసుకుంటారు కిసాన్ క్రెడిట్ కార్డు ఉన్నవారికి రానున్న రోజుల్లో కేంద్రం రూపే కార్డులు అందించనుంది అదనంగా రూ 50 వేల నుంచి 2 లక్షల వరకు రుణం పొందే వీలుంటుంది కార్డు పొందిన వారికి ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన జీవనజ్యోతి బీమా యోజన వర్తిస్తుంది దీనిపై నాలుగు లక్షల రూపాయల వరకు ప్రమాద బీమా ఉంటుంది ఆయా మండలాల పరిధిలోని వ్యవసాయ అధికారులు కిసాన్ క్రెడిట్ కార్డుల ఉపయోగాలను రైతులకు వివరించి వారికి లబ్ధి చేకూరి విధంగా అవగాహన కల్పించి రైతులను ప్రోత్సహించాలి.

స్థానిక ఎన్నికల పై దృష్టి సారించండి

- సూర్యాపేట జిల్లా సీపీఐ విస్తృత నిర్మాణ కౌన్సిల్లో
- రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు దిశానిర్దేశం

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



భావ సారూప్యత గల పార్టీలతో పొత్తు పెట్టుకుని, స్థానిక ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో గెలిచేందుకు దృష్టి సారించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు జిల్లా సీపీఐ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగిన సీపీఐ పార్టీ జిల్లాస్థాయి విస్తృత నిర్మాణ కౌన్సిల్ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ పల్లె సీమలే దేశానికి పట్టుకొమ్మ లన్న జాతిపిత మహాత్మా గాంధీ మాటల్లో ఎంతో వాస్తవం దాగి ఉన్నదని, అందుకని స్థానిక సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు సీపీఐ గెలుచుకోవడం ద్వారా క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసుకోవడమే కాకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన లబ్దిదారులకు మాత్రమే అందేలా చూడవచ్చని, అందుకొరకు భావ సారూప్యతగల బలమైన రాజకీయ పక్షాలతో పొత్తు కుదుర్చుకొని అధిక స్థానాలు కైవసం చేసుకోవడం కొరకు వ్యూహం రూపొందించుకోవాలని ఆయన ఉద్బోధించారు. అనంతరం సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ... గ్రామీణ స్థాయిలో వివిధ వృత్తుల్లో జీవిస్తున్న వారిని సమీకరించి ఆయా వృత్తులకు సంబంధించిన సంఘాలు నిర్మించడం ద్వారా క్షేత్రస్థాయిలో ప్రజాసంఘాల నిర్మాణం బలోపేతవుతుందని తద్వారా పార్టీ బలం మరియు ఇమేజ్ పెరుగుతుందని ఆయన అన్నారు.సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్ మాట్లాడుతూ... కమ్యూనిస్టు పార్టీకి సిద్ధాంతమే పునాది అని, శ్రమకు తగ్గ ఫలితం లభించాలని, శ్రమ దోపిడీ లేని ఒక నూతన సమాజం నిర్మించాలనే లక్ష్యంతో,100 సంవత్సరాలనాడు భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించిందని ఓట్లతో సీట్లతో సంబంధం లేకుండా ప్రజా సమస్యలే అజెండాగా, దేశవ్యాప్తంగా విద్యార్థి యువజన కార్మిక కర్షక మహిళ రైతాంగ ఉద్యమాలు నిర్వహించిన ఘన చరిత్ర సిపిఐ పార్టీది అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్వాతంత్ర సమరయోధులు దొడ్డ నారాయణరావు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు యల్లావుల రాములు, మేకల శ్రీనివాసరావు యల్లంల యాదగిరి ధూళిపాళ ధనుంజయ నాయుడు, మండవ వెంకటేశ్వర్లు కంబాల శ్రీనివాస్ బద్దం కృష్ణారెడ్డి బత్తినేని హనుమంతరావు పోకల వెంకటేశ్వర్లు ఎస్కే లతీఫ్ దేవరం మల్లీశ్వరి, బూర వెంకటేశ్వర్లు, గుండు వెంకటేశ్వర్లు అనంతుల మల్లీశ్వరి పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) నాయకులు దశరథ మృతి

నవతెలంగాణ-మునగాల



మండలపరిధిలోని కొక్కిరేణి గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) నాయకులు ముంత దశరథ అనారోగ్యంతో శనివారం కొక్కిరేణిలో మృతి చెందారు.ఆయన భౌతికకాయాన్ని పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమట్ల వెంకటేశ్వర రావు సందర్శించి పూలమాలలేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశరథ మరణం పార్టీకి తీరనిలోటని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో పార్టీ పురోభివృద్ధికి అంకితమై పనిచేసిన గొప్ప కార్యకర్తని కొని యాడారు.మిలిటెంట్ కార్యకర్తగా మంచి గుర్తింపు తెచ్చుకున్నారని గుర్తుచేశారు. ఎన్ని ఇబ్బందులు వచ్చినా పార్టీ కి అంకితమై పనిచే శాలిని చెప్పారు.ఆయన మరణం పార్టీ ప్రజా సంఘాల కు తీరనిలో టిని చెప్పారు.అనంతరం జరిగిన అంతిమయాత్రలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఎస్కే సైదా, సిపిఎం సీనియర్ నాయకులు పోటు పుల్లయ్య గ్రామ శాఖ కార్యదర్శి నందిగామ సైదులు, మాజీ సర్పంచ్ రావులపెంట వెంకన్న, మాజీ ఉప సర్పంచులు రావులపెంట బ్రహ్మం, రేఖ లింగయ్య సింగిల్ విండో డైరెక్టర్ నిడికొండ శంబయ్య, ములకలపల్లి సైదులు, ఇంటూరి హుస్సేన్, ములకలపల్లి నాగరాజు, మామిడి గురుమూర్తి, పాల్గొన్నారు.



తరగతులపై నిర్వహణపై డీఈఓ తనిఖీ

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను శనివారం డీఈఓ బి బిక్షపతి తనిఖీ చేశారు. అనంతరం జెడ్పీహెచ్ఎస్ఎల్ ఆరు, ఏడు తరగతుల విద్యార్థులకు సంబందించిన గణితశాస్త్రం బోధన తరగతులు గత నెల రోజులుగా సరిగ జరగటం లేదని ఆ గ్రామస్తులు ఆ గ్రామానికి చెందిన రాష్ట్ర శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్ళారు. దీంతో సమస్యను పరిష్కరించి విద్యార్థులకు గణితబోధన సక్రమంగా జరిగేట్లుగా తగిన చర్యలు తీసుకోవాలని డీఈఓను చైర్మెన్ కోరారు. ఈ మేరకు పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు వెంకట్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఉపాధ్యాయుల సమావేశంలో డీఈఓ పాల్గొన్నారు. కాగా గణిత, భౌతికశాస్త్ర ఉపాధ్యాయులు ఆరవ తరగతికి భౌతికశాస్త్ర ఉపాధ్యాయుడు గణితం బోధించాలని, ఏడు తరగతికి గణితాన్ని గణితశాస్త్ర ఉపాధ్యాయుడు బోధించాలని తీర్మానం చేశారు. అయినప్పటికి ఈ సమావేశంలో ఆ ఇద్దరు ఉపాధ్యాయుల మధ్య వివాదం సద్దుమణగలేదు. దీంతో సమావేశంలో జరిగిన విషయంపై డీఈఓకు హెచ్ఎం నివేదికను అందజేశారు. అంతకుముందు డీఈఓ ఆ పాఠశాలలో నెలకొన్న సమస్యలను విద్యార్థులను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గ్రీన్‌గ్రోవ్‌లో ఫ్రెండ్‌షిప్ డే వేడుకలు

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని గ్రీన్‌గ్రోవ్ పాఠశాలలో విద్యార్థులు శనివారం ఫ్రెండ్‌షిప్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రపంచవ్యాప్తంగా ఆగస్టు నెలలో మొదటి ఆదివారం నిర్వహించే ప్రపంచస్నేహితుల దినోత్సవాన్ని విద్యార్థులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు సొంతంగా తయారుచేసి ఫ్రెండ్‌షిప్ బ్యాండ్ స్నేహ బంధానికి గుర్తుగా ఒకరికొకరు కట్టుకొని తమ స్నేహం చిరకాలం వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ అభినందనలు తెలుపుకున్నారు. విద్యార్థులు స్నేహానికి సంబంధించిన పాటలు పాడి నృత్యాలు ప్రదర్శించారు.స్నేహంగొప్పతనం గురించి చక్కగా ఉపన్యసించారు.ఈ సందర్భంగా పాఠశాల చైర్‌పర్సన్ బండి వీణఅనిల్‌కుమార్‌రెడ్డి మాట్లాడారు.మనిషి జీవితంలో అత్యున్నతమైన బంధం స్నేహబంధమేనని, స్నేహానికి కులం, మతం, వర్ణ భేదాలు, ధనిక, పేద, ఆడ, మగ భేదాభిప్రాయాలు లేని కల్మషం లేని మనుషుల మనసుల కలయిక అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఎస్.లక్ష్మీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చిట్యాల గ్రీన్ గ్రో పాఠశాలలో స్నేహితుల దినోత్సవం

నవతెలంగాణ-చిట్యాల



మున్సిపాలిటీ పరిధిలోని గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో స్నేహితుల దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు స్నేహపూర్వకంగా ఫ్రెండ్స్ బ్యాండ్ ను కట్టుకున్నారు. అనంతరం ఫ్రెండ్‌షిప్ ఆకారంలో వివిధ విన్యాసాలను ప్రదర్శించారు .ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ బండి వీణ అనిల్ కుమార్ రెడ్డి, పాఠశాల డైరెక్టర్ జూలకంటి వేణుగోపాల్‌రెడ్డి, పాఠశాల ఏవో పోల గోవర్ధన్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అర్హులైన పేదలందరికీ తెల్ల రేషన్ కార్డులు ఇవ్వాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

అర్హులైన పేదలందరికీ తెల్ల రేషన్ కార్డులు ఇవ్వాలని,ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ వెంటనే అమలు చేయాలని సీపీఐఎంఎల్ మాస్ లైన్ జిల్లా కమిటీ సభ్యులు పేర్ల నాగయ్య అన్నారు. శనివారం తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేసి అనంతరం ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు అనేక రకాల వాగ్దానాలు చేసిందని, కానీ ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలు గడిచిన ఇప్పటికీ వాటి అమలుకు పూనుకోవటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రైతన్నకి రుణమాఫీ చేయడమే కాకుండా కొత్త రుణాలను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా మాజీ అధ్యక్షులు వేరుపుల లక్ష్మన్న, నాయకులు మీనయ్య, నారాయణ, అంజయ్య పి వై ఎల్ జిల్లా నాయకులు వేరుకుల పరుశురాం, హుస్సేన్, పార్టీ డివిజన్ నాయకులు కందుకూరి కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ మున్సిపాలిటీ అభివృద్ధే లక్ష్యం

- మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపాలిటీ అభివృద్ధే తన లక్ష్యమని మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలోని 14వ వార్డులో అండర్‌గ్రౌండ్ డ్రయినేజీ నిర్మాణపనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం వార్డులోని ప్రజలతో మాట్లాడారు. వార్డుకు సంబంధించి సమస్యలు ఉంటే పరిష్కరిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మెన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్లు సందగల్ల విజయసతీశ్‌గౌడ్, పోలోజు శ్రీధర్‌బాబు, నాయకులు తాడూరి పరమేశ్, వర్కాల రవిగౌడ్, దొడ్డి రాములు, గణేశ్, ఉష్కాగుల నాగరాజు, ఉడుగుకృష్ణగౌడ్, వార్డు ప్రజలు **పాల్గొన్నారు.**

సమాచార హక్కు ప్రచార సమితి నియోజకవర్గ ఉపాధ్యక్షునిగా రాజు

నవతెలంగాణ-దేవరకొండ

సమాచార హక్కు ప్రచార సమితి దేవరకొండ నియోజకవర్గ ఉపాధ్యక్షులుగా మండలంలోని గొట్టిముక్కల గ్రామానికి చెందిన ముకురోజు రాజు శనివారం నియమాకమయ్యారు. సమాచార హక్కు ప్రచార సమితి రాష్ట్ర అధ్యక్షులు కాత్రావత్ రాజు నియమాక పత్రం అందజేసినట్లు రాజు తెలిపారు. ప్రజలందరికీ మేలు కోసం కృషి చేస్తానన్నారు.

స్వచ్ఛదనం ,పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

- ఎంపీడీవో సునీత

నవతెలంగాణ-నూతనకల్



స్వచ్ఛదనం-పచ్చ ధనం అనే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో సునీత పిలుపునిచ్చారు శనివారం మండల పరిధిలోని లింగంపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో మాట్లాడుతూ ఈ నెల 5 సెప్టెంబర్9వ తేదీవరకు మండలంలోని అన్నిగ్రామ పంచాయితీలలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పంచాయతీ ప్రత్యేక అధికారులు కార్యదర్శులు,ఫీల్డ్ అసిస్టెంట్స్, అంగన్వాడీ టీచర్స్ ఆశ లు,స్కూల ప్రధానోపాధ్యాయులు స్వయం సహాయక సంస్థలు, జీపీ సిబ్బంది పాల్గొని విజవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బాణాల మధుసూదన్‌రెడ్డి ఆశ వర్కర్లు అంగన్వాడీలు తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

నవ తెలంగాణ- మిర్యాలగూడ రూరల్



తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగులను జాబ్ క్యాలెండర్ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి ఎండి.షోయబ్ అన్నారు. శనివారం ఖాళీల భర్తీ వివరాలు తెలుపకుండా జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించిన సీఎం రేవంత్‌రెడ్డి, అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన దానం నాగేందర్ దిష్టిబొమ్మలను పట్టణంలో ఊరేగించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో హైద్రాబాద్ అశోక్‌నగర్‌కు వచ్చిన రాహుల్‌గాంధీ నిరుద్యోగులను రెచ్చగొట్టి మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే సంవత్సరానికి రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని మాట ఇచ్చి నేడు తప్పారని అన్నారు. ఉద్యోగాల పేరిట తెలంగాణ యువతను మోసం చేసిన రాహుల్‌గాంధీ వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ మిర్యాలగూడ మండల పార్టీ అధ్యక్షుడు అంజియాదవ్, నాయకులు దస్తునాయయక్, కిరణ్, మల్లేష్, మహేష్, శివనాయక్ తదితరులు పాల్గొన్నారు.

దేవాలయంలో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

ప్రసిద్ధ దేవాలయంలో ఒకటైన యాదగిరిగుట్టలో స్థానిక నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని మండల అధ్యక్షులు కంబాల వెంకటేష్‌యాదవ్ అన్నారు.శనివారం ఏఐవైఎఫ్ యాదగిరిగుట్ట మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు.దేవాలయ ఉద్యోగులు దాదాపు 14 సంవత్సరాలుగా ఇక్కడే ఉండడం వలన కొండపైన అవినీతి అక్రమాలు జరుగుతున్నాయని,కాంట్రాక్టు ఉద్యోగాల్లో సైతం వారికి సంబంధించిన వారికి పైరవీలా ద్వారా ఇప్పించడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు పెద్దపీట వేయాలని,నిరుద్యోగులను దృష్టిలో పెట్టుకొని పోటీ పరీక్షలు రాసే కొత్త అభ్యర్థులకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.ఈనెల 5వ తేదీన భువనగిరిలో జరిగే యువజన సమాఖ్య జనరల్ బాడీ సమావేశానికి యువత పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని కోరారు.ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ నాయకులు అనంతుల నర్సింహ్మకంబాల రాజు,సంగి అరవింద్,పి.మహేష్, టి. శేఖర్, తమ నర్సింహ తదితరులు పాల్గొన్నారు.



సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ -నకిరేకల్

నిరుద్యోగులకు ఇచ్చిన మాట ప్రకారం అసెంబ్లీలో జాబ్ క్యాలెండర్ ప్రకటించిన సందర్భంగా శనివారం ఎన్ఎస్యుఐ ఆధ్వర్యంలో పట్టణంలోని వాసవి కాలేజ్ స్టడీ హాల్ ఆవరణలో నిరుద్యోగులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి కోమటిరెడ్డి వెంకటరడ్డి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్యుఐ జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లి అంజన్ యాదవ్, మండల వైస్ ప్రెసిడెంట్ ఏకుల గణేశ్, నాయకులు కోణతం శౌర్య, పాలడుగు సందీప్ , మాధ వంశీ, బండి శ్రీను, పొదేటి సింహాద్రి, విద్యార్థి , నిరుద్యోగులు పాల్గొన్నారు.

,మిర్యాలగూడ రూరల్: ఎన్నో ఏళ్లుగా నిరుద్యోగులు ఎదురుచూస్తున్న జాబ్ క్యాలెండర్ను ప్రకటించడం పట్ల సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి ఎన్ఎస్ యుఐ నాయకులు శనివారం పట్టణంలో పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ యుఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రూపవత్ హరిప్రసాద్ ,అనిల్, అమర్, రాజు, శివ, పవన్, నాగరాజు, సతీష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేష్టం

నవతెలంగాణ-చండూరు



తల్లి పాలు బిడ్డకు ఎంతో శ్రేష్టమని, పుట్టిన అరగంట వ్యవధిలోనే బిడ్డకు తల్లిపాలు పట్టించాలని మునుగోడు ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీఓ లావణ్యకుమారి, ఏసీడీపీఓ వెంకటమ్మ, సూపర్‌వైజర్ యాదమ్మ అన్నారు. శనివారం మండలంలోని పుల్లెంల అంగన్వాడీ కేంద్రం-3లో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముర్రుపాలు బిడ్డకు అమృతం లాంటివని, వ్యాధి నిరోధకశక్తి పెరుగుతుందని తెలిపారు. తల్లిపాల విశిష్టత గురించి వివరించారు. అనంతరం గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రభువర్ధన్‌రెడ్డి,. అంగన్‌వాడీ టీచర్లు టి.ధనలక్ష్మి, ఏ.లక్ష్మమ్మ, బి.ధనలక్ష్మి, వివికే లక్ష్మి, ఆశాలు, ఆయాలు, గర్భిణులు ,బాలింతలు పాల్గొన్నారు.

అదేవిధంగా మండలంలోని కోటయ్యగూడెం అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో అనుముల ప్రాజెక్టు అంగన్వాడీ సూపర్ వైజర్ సుజాత తల్లిపాల వల్ల బిడ్డకు కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ సునీత, మౌనిక, ఏఎన్ఎం లక్ష్మి, ఆశ భవాని తదితరులు పాల్గొన్నారు.

కుర్చీలు పంపిణీ

నవతెలంగాణ-శాలిగౌరారం

చైత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో సిఐఎస్ఎఫ్ కానిస్టేబుల్ గంటా మహేష్, యంగిలి రామకృష్ణగౌడ్‌లు శాలిగౌరారం పోలీస్ స్టేషన్ కు శనివారం కుర్చీలు బహుకరించారు. శాలిగౌరారం ఈకార్యక్రమంలో నల్లగొండ జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వడ్లకొండ పరమేష్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బండపల్లి కొమరయ్య మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు చామాల జయపాల్ రెడ్డి ఎంపీటీసీ జోగు సైదమ్మ, శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మామిడిపల్లి ప్రశాంత్ బొల్లి కొండ గణేష్ శ్రీరాందాస్ రాజు నిమ్మల వీరస్వామి చిత్తలూరు శ్రీనివాస్ బట్ట శ్రీనివాస్ బొల్లెపల్లి నాగరాజు తదితరులుపాల్గొన్నారు.

జరగని పోస్టుమార్టం

నవతెలంగాణ-నకిరేకల్

ఆకతాయి వేధింపులు తాళలేక ఆత్మహత్య చేసుకున్న వివాహిత మహిళ పోస్టుమార్టం శనివారం నిర్వహించలేదు. మండలంలోని నోముల గ్రామానికి చెందిన యల్మకంటి అనిత శుక్రవారం ఆత్మహత్య చేసుకున్న సంఘటన పాఠకులకు విధితమే. శనివారం రాత్రి వరకు చర్చలు సఫలం కాలేదు. అందువల్ల మృతదేహం స్థానిక ప్రభుత్వాసుపత్రి మార్చరీ గదిలోనే ఉంది.శనివారం రాత్రి వరకు కూడా పోలీసులకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని సిఐ రాజశేఖర్ తెలిపారు.

ఎన్నికల హామీలను అమలు చేయాలి

సీపీఐ జిల్లా కార్యదర్శినెల్లికంటి సత్యం

నవతెలంగాణ-చండూరు

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని ,ప్రజా సమస్యలను పరిష్కరించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు. ఆ పార్టీ గట్టుప్పల మండలం నిర్మాణ కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడం కోసం భారత కమ్యూనిస్టు నిరంతరం పోరాటాలను నిర్వహిస్తుందన్నారు. ప్రభుత్వాలు ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని,బ్యాంకులో పంట రుణం తీసుకున్న ప్రతి రైతుకు ఎలాంటి షరతులు లేకుండా రెండు లక్షల వరకు పంట రుణమాఫీ చేయాలని,పేద ప్రజలకు రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు నలపరాజు రామలింగయ్య మాట్లాడుతూ గ్రామాలలో ఉన్న సమస్యల పైన ఉద్యమాలు నిర్వహిస్తూ పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో బొమ్మరబోయిన లాలు, మండల కార్యదర్శి బీమనపల్లి రమేష్,రాపోలు సత్తయ్య,గడ్డం నవీన్,వర్కల యాదగిరి, టేకుమాట్ల లింగుస్వామి, గోపయ్య, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పోస్టుకు ఎంపికైన మనోజ్ కుమార్

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ పట్టణానికి చెందిన నల్లగొండ మనోజ్ కుమార్ టిజీపీఎస్సి విడుదల చేసిన సివిల్ ఏఈఈ ఫలితాలలో పబ్లిక్ హెల్త్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ విభాగానికి ఎంపికయ్యారు. మనోజ్ కుమార్ ఐ ఐ టి హైదరాబాద్ లో బీ టెక్ చేసి ప్రస్తుతం ఐఐటి చెన్నైలో ఎంటెక్ చేస్తున్నారు. ప్రభుత్వ సర్వీసుల పట్ల మక్కువతో మొదటి ప్రయత్నంలోనే ఉద్యోగం సాధించారు. మనోజ్ కుమార్ తండ్రి నల్లగొండ సత్యనారాయణ మండల పరిధి చందుపట్లలో ఆంగ్ల ఉపాధ్యాయులుగా, తల్లి గజ్జల సరిత నకిరేకల్ పట్టణంలోని బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భౌతికశాస్త్ర ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్నారు. కుటుంబ సభ్యులందరూ ప్రభుత్వ సర్వీసులలో వుండటం గమనార్హం.

నల్లగొండ జిల్లా ఎస్సీ సెల్ చైర్మెన్‌గా స్వామి

నవతెలంగాణ-చిట్యాల

జిల్లా ఎస్సీ సెల్ చైర్మెన్‌గా చిట్యాల పట్టణానికి చెందిన బోడ స్వామిని నియమిస్తున్నట్లు శనివారం ఎస్సీ సెల్ రాష్ట్ర చైర్మెన్ నగరిగారి ప్రీతం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా బోడ స్వామి మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంలను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు మేడి నరేష్, కాంగ్రెస్ నాయకులు పెరిక ఆంజనేయులు, బోడ శ్రీను, కూరపాటి గణేష్, మేడి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విప్‌ను అభినందించిన జాన్‌బాబు

నవతెలంగాణ-రాజపేట

రాజాపేట మండలం పాముకుంట గ్రామానికి చెందిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ విభాగం ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు మామిడిగండ్ల జాన్‌బాబు శనివారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించి అభినందించారు. ఎమ్మెల్సీ అభ్యర్థిగా తనను ఎంపిక చేయాలని ఈ సందర్భంగాసీఎం ఆదేశాల మేరకు, జాతీయ కాంగ్రెస్ పార్టీ పెద్దల సూచనల మేరకు వినతిపత్రం అందజేశారు. అనంతరం జాన్‌బాబు మాట్లాడుతూ బీర్ల ఐలయ్య సానుకూలంగా స్పందించినట్లు సంతోషం వ్యక్తం చేశారు. బీర్ల ఐలయ్య మరిన్ని ఉన్నత పదవులు పొందాలని తెలిపారు.

ఘనంగా గోరింటాకు వేడుకలు

నవతెలంగాణ- నకిరేకల్

ఆషాడ మాసం సందర్భంగా పట్టణ పరిధిలోని పన్నాలగూడెంలో మహిళలు గోరింటాకు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో పీఆర్‌టీయూ మండల అధ్యక్షురాలు కడారు అనిత, సుభాషిని, సత్యవతి, ఇందిర, అంజలి, నవత, రేణుక, భారతి, పద్మ, ప్రేమ, మేరీ, కవిత, వసంత తదితరులు పాల్గొన్నారు.

ప్రసాద్ మేస్త్రీకి నివాళులర్పించిన మున్సిపల్ చైర్మెన్

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని 9వవార్డుకు చెందిన రుద్రారపు ప్రసాద్ మేస్త్రి అనారోగ్యంతో మరణించగా శనివారం ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేసిన మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ ఎస్కే ఇబ్రహీం, జిట్టా చంద్రకాంత్, బోడ శీను, పాల శివ, కుక్కల టిల్లు, చొల్లేటి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలు బిడ్డకు ఎంతో మేలు చేస్తాయి

నవతెలంగాణ-పెద్దవూర



తల్లి పాలతోనే బిడ్డకు ఎంతో మేలు చేస్తాయని పుట్టిన అరగంట వ్యవదిలోనే బిడ్డకు తల్లిపాలు పట్టించాలని అనుముల ప్రాజెక్టు అంగన్వాడీ సూపర్ వైజర్ గౌసియా బేగం అన్నారు. శుక్రవారం తల్లిపాల వారోత్సవాలలో భాగంగా మండలంలోని పొట్టేవానితండా అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల గురించి అంగన్వాడీ టీచర్లకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి మాట్లాడారు.బిడ్డ శారీరక, మానసిక వికాసానికి తల్లిపాలు దోహదపడతాయని అన్నారు. ప్రసవం జరిగిన జరిగిన అరగంట వ్యవధిలోనే బిడ్డకు తల్లిపాలు పట్టించాలన్నారు. ముర్రుపాలు బిడ్డ వ్యాధినిరోధక శక్తి పెరుగుదలకు దోహదపడుతుందని ఆమె తెలిపారు. ఆరునెలల వరకు తల్లిపాలనే ఆహారంగా ఇస్తే బిడ్డ ఆరోగ్యంగా ఎదుగుతుందని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ నారాయణమ్మ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాపిరెడ్డి, గర్భవతులు, బాలింతలు గ్రామస్తులు పాల్గొన్నారు.

చిట్యాల : మండలంలోని ఆరెగూడెం పిట్టంపల్లి, ఏపూరు గ్రామాలతో పాటు మున్సిపాలిటీ పరిధిలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నాలుగు అంగన్వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్లు రోజా, శ్రీలత తల్లిపాల విశిష్టత గురించి వివరించారు. అనంతరం గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు సరళ, పుష్పలత నాగమణి, శాంత, అంగన్వాడి టీచర్స్ దాడి అరుణ, అపర్ణ, జ్యోత, శోభారాణి, కృష్ణవేణి, పుష్ప, ఆశా కార్యకర్తలు జయమ్మ ,భాగ్య ,సునీత ,తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి : మండల కేంద్రంలోని మూడు అంగన్వాడి కేంద్రాల టీచర్ల ఆధ్వర్యంలో శనివారం తల్లిపాల వారోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టీచర్లు తల్లులను ఉద్దేశించి మాట్లాడుతూ తల్లిపాలతోని బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని అప్పుడే పుట్టిన బిడ్డలకు వెంటనే పట్టించిన ముర్రుపాలు బిడ్డలకు మొదటి టీకాగా పనిచేస్తాయని తల్లిపాల ప్రాముఖ్యతను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు థెరీసా, ఇందిరా, ఆయాలు వెంకటమ్మ, రోహినమ్మ, ఆశా కార్యకర్తలు లలిత, సునీత, కవిత, తల్లులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ : తల్లిపాలు బిడ్డకు ఎంతో ఆరోగ్యాన్ని కలిగిస్తాయని మిర్యాలగూడ సూపర్వైజర్ నజీమా అన్నారు శనివారం తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా 17వ వార్డు అంగన్వాడి సెంటర్లో తల్లిపాల ఆవశ్యతపై తల్లులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా 6నెలలు నిండిన శిశువులకు అన్నప్రాసన చేయటం చేశారు. ఆమె మాట్లాడుతూ.. తల్లిపాల ప్రాముఖ్యత గురించి వివరిస్తూ, బిడ్డ పుట్టిన తర్వాత మొదటి గంటలోపు తల్లిపాలను ఇవ్వాలన్నారు. అనంతరం తల్లిపాల వారోత్సవాల ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు . నర్మదా చిన్నమ్మ.లలిత. ఏ ఎన్. ఎమ్. భాగ్యమ్మ, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

స్నేహమేరా జీవితం... స్నేహమేరా శాశ్వతం

నవతెలంగాణ-రాజపేట



సృష్టిలో అందరి కర్తవ్యాన్ని బాధ్యతలను నిర్వర్తిస్తూ వజ్రం కంటే విలువైనదిగా స్నేహం ఉంటుందని నిరూపిస్తూ పలువురు దశాబ్ద కాలాలపాటు తమ స్నేహాన్ని కొనసాగిస్తున్నారు. అమ్మలా ప్రేమను పంచి నాన్నల బాధ్యతలు నేర్పి అక్కలా జాగ్రత్తలు చెప్పి తమ్ముడిలా పేజీలు పెట్టి గురువుల కర్తవ్యాన్ని గుర్తు చేస్తూ జీవిత భాగస్వామిలా కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ సృష్టిలో అందరి స్థానాలను భర్తీ చేసేవాడే నిజమైన స్నేహితుడు. స్నేహానికి కులం మతం జాతి హోదా వయసులో ఇలాంటివేగా ఏదీ ఉండవని కొందరు నిరూపిస్తున్నారు.రాజపేట మండలంలో మొదటి స్థానంలో మాజీమంత్రి మోత్కుపల్లి నర్సింలు, గిరెడ్డి ముకుందారెడ్డిలు ఆరు దశాబ్దాలకు కాలంపైగా స్నేహాన్ని కొనసాగిస్తున్నారు. వారిద్దరూ పారుపల్లి గ్రామంలో జన్మించగా వారి స్నేహాన్ని చూసిన వారెవరైనా ప్రశంసిస్తారు. అదేవిధంగా ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగి ఉద్యోగ విరమణ పొందిన బల్ల దామోదర్, వంచ ఉపేందర్ రెడ్డి బూరుగు మహేందర్ రెడ్డిలు త్రిమూర్తులుగా మంచి స్నేహితుడుగా కొనసాగుతున్నారు. వారి స్నేహాన్ని గూర్చి మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ తో సహా అనేకమంది పెద్దలు కొనియాడి అభినందించారు. అదేవిధంగా రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు రాపోలు రామచంద్ర రెడ్డి బిర్రు సుదర్శన్ లు కూడా ఆరు దశాబ్దాలకు పైగా స్నేహాన్ని కొనసాగిస్తున్నారు. ఒకరోజు తేడాలో జన్మించినవారు ఒకటో తరగతి నుండి పూర్తి విద్యాభ్యాసం, ఒకే చోట నిర్వహించి ఉద్యోగ విరమణ పొందిన తర్వాత కూడా స్వగ్రామమైన రాజపేట లోనే ఉంటూ వారి స్నేహాన్ని కొనసాగిస్తూనే ఉన్నారు. ఆధ్యాత్మిక సేవ కార్యక్రమాల్లో వారిద్దరూ కలసి పనిచేస్తూ దాతృత్వాన్ని కూడా అందిస్తూ అందరి ప్రశంసలు పొందుతున్నారు. 1986 - 87 ఎస్ఎస్సి బ్యాచ్ కు చెందిన రాజపేట మండల కేంద్ర వాస్తవ్యులు పుల్లూరు ఉపేందర్, బెజిగం శ్రీనివాసులు ఉప్పల రమేష్ లు కూడా నాలుగు దశాబ్దాల నుండి స్నేహాన్ని కొనసాగిస్తున్నారు. వృత్తిపరంగా వేరువేరుగా తమ జీవితాలను కొనసాగుతున్నప్పటికీ కనీసం వారం రోజులకు ఓసారైనా వారు కలుసుకొని స్నేహానికి మారుపేరు తామే అంటూ నిరూపిస్తున్నారు. ప్రస్తుతం స్నేహమనేది ఫోన్లకు వాట్సప్ లకు మాత్రమే పరిమితమై అవసరమున్న సమయంలో మాత్రమే మాట్లాడుకోవడం నటించడం కొందరిలో కనిపిస్తున్నదనేది నిస్టూర నిజం. అన్ని మంచి చెడులను పంచుకునేందుకు ఆ భగవంతుడు స్నేహితుడు అనేవాడిని పుట్టిస్తూ ఉంటాడని నిజమైన స్నేహితుడు ఉన్నవాడే అసలైన ధనవంతుడనేది అక్షర సత్యం. ప్రస్తుత రెండులో స్నేహితుల దినోత్సవం ఆగస్టు మొదటి ఆదివారం వీలైన తీరులో జరుపుకుంటున్నారు.

తాటి చెట్లు తొలగించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-ఆత్మకూరు ఎం

గీత వృత్తినే నమ్ముకుని జీవిస్తున్న గీతా కార్మికుల జీవితాలను దెబ్బ కొట్టే విధంగా తాడి చట్లను తొలగించిన వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని గౌడ సంఘం అధ్యక్షులు పంజాల నర్సయ్యగౌడ్ ప్రభుత్వాన్ని కోరారు.శనివారం మండలకేంద్రంలో కోల స్వామి వ్యవసాయభూమి వద్ద అనుమతులు లేకుండా కళ్ళు పారే తాటిచెట్లను దౌర్జన్యంగా తొలగించారని తెలిపారు. శనివారం మండలకేంద్రంలోని కోల స్వామి వ్యవసాయభూమిలో తొలగించిన తాటిచెట్లను గౌడ సోదరులతో కలిసి ఆయనపరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలకేంద్రానికి చెందినయాస నర్సిరెడ్డి ఇతరుల వ్యవసాయ భూమిని కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తున్నానని తెలిపారు.అతడు గతంలో ఇతరుల వ్యవసాయ భూమిని కౌలుకు తీసుకున్నచోట కూడా తాటి చెట్టును తొలగించినప్పుడు తాటిచెట్లను తొలగించవద్దన్నారు.అతనికి పదేపదే గౌడ సోదరులు చెప్పిన వినకుండా, ప్రస్తుతం కౌలుకు చేస్తున్న వ్యవసాయభూమిలోఉన్న కల్లు పారుతున్న తాటిచెట్లను జేసీబీ సహాయంతో తొలగించామన్నారు.నర్సిరెడ్డిపై చట్టరీత్యా చరలు తీసుకొని గౌడసోదరులకు న్యాయంచేయాలని మోత్కూర్ ఎక్సైజ్ (అప్కారి) అధికారులకు ఫిర్యాదు చేశామన్నారు.ఈకార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు నాట రాజు కార్యదర్శి బొడిగ వెంకన్న డైరెక్టర్లు రంగ స్వామి, బత్తిని నర్సింహ, బూడిది రాజు నాయకులు రంగ శ్రీను, మాద నర్సయ్య, బత్తిని శ్రీశైలం, నాతి స్వామి తదితరులు పాల్గొన్నారు.

వెంపటి ప్రాథమిక పాఠశాల నుంచి రాష్ట్రస్థాయి క్రీడా పాఠశాలకు ఇద్దరు విద్యార్థుల ఎంపిక

నవతెలంగాణ-తుంగతుర్తి

రాష్ట్రస్థాయిలో రెండు క్రీడా పాఠశాలకు ఇద్దరు విద్యార్థులు ఎంపిక కావడం హర్షించదగ్గ విషయమని వెంపటి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వెంకట్రామనర్సమ్మ అన్నారు. తెలంగాణ రాష్ట్ర క్రీడా సాధికార సంస్థ (షాట్స్)ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో గల మూడు క్రీడా పాఠశాలలు (హకింపేట్, కరీంనగర్, ఆదిలాబాద్) కోసం ఎంపిక పోటీల్లో భాగంగా 2024-2025 సంవత్సరమునకు గాను నాలుగవ తరగతి ప్రవేశానికి జరిగిన రాష్ట్రస్థాయి ఎంపికలలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వెంపటికి చెందిన బద్ది వైష్ణవి-కరీంనగర్ క్రీడాపాఠశాలకు, పుల్లూరు నితిన్ ఆదిలాబాద్ క్రీడా పాఠశాలకు, ఇద్దరురాష్ట్రస్థాయిలో ఎంపికయ్యారు.. వారిని పాఠశాల ఉపాధ్యాయబృందం అభినందించి మెమొంటోలు అందజేయడం జరిగింది. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చిత్తలూరి వెంకటరామనర్సమ్మ మాట్లాడుతూ.. జూన్ నెల28వ తారీఖున జరిగిన సూర్యాపేటజిల్లాస్థాయి ఎంపికలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఎంపికై, హైదరాబాదులో జూలై 10వ తారీఖున హకీమ్ పేట కేంద్రంగా రాష్ట్రస్థాయి ఎంపికలలో పాల్గొని రాష్ట్రస్థాయిలో రెండు క్రీడాపాఠశాలలకు ఇద్దరు విద్యార్థులుఎంపిక కావడం..సంతోషదాయకమని, విద్యార్థులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని విద్యా, క్రీడా రంగాలలో రాణించాలన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పాలకుర్తి ఎల్లయ్య, పాలకూరి జ్యోతి, మల్లెపాక రవీందర్,గుండ్ల ఆంజనేయులు, శీలోజ రమాదేవి, అబ్బగాని మంజుల పాల్గొన్నారు.